RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 04 నవంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:130

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రమాద ఘటనాస్థలంలో దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సీఎం
ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర వైద్య సేవలు
హెల్త్ఎమర్జెన్సీ తరహాలో మెరుగైన వైద్యం అందించాలని
ఆర్టీసీ ఎండీ రవాణా కమీషనర్ ,ఫైర్‌డీజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డీజీపీలకు ఆదేశం

సంఘటన స్థలాన్ని సందర్శించిన మంత్రులు పొన్నంప్రభాకర్,
శ్రీధర్‌బాబు ,స్పీకర్‌గడ్డం ప్రసాద్‌కుమార్,
ప్రభుత్వచీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి,
మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి,

వార్తా 3 లో



మృతుల కుటుంబాలకు ప్రగాడ సానుభూతిని తెలిపిన మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి,

## ప్రపంచంలో 40 కి.మీ టన్నెల్ ఎక్కడా లేదు

**ఎన్ని అడ్డంకులు వచ్చినా తొలగొంచుకుని ప్రాజెక్టు పూర్తి చేసుకుందాం**

**మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**





30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983 లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైంది
ఉమ్మడి రాష్ట్రంలో 2004 లో వైఎస్ రాజశేఖరరెడ్డి గారు టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారు
రూ. 1968 కోట్లతో టెండర్లు ఇచ్చారు
టన్నెల్ బోర్ మిషన్ తో దేశంలోనే తొలిసారి ఎస్ఎల్బీసీ టన్నెల్ కు ఉపయోగించారు
2014 వరకు కి.మీ టన్నెల్ పనులు పూర్తయ్యాయి
తెలంగాణ ఏర్పడిన తరువాత పదేళ్లలో పది కి.మీ కూడా కేసీఆర్ పూర్తిచేయలేదు
రాజకీయ దురుద్దేశంతో హరీష్, కేసీఆర్ ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు.
గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారు
ప్రపంచంలో 40 కి.మీ టన్నెల్ ఎక్కడా లేదు
ఇది పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుంది
ఆనాడు 2 వేల కోట్లు ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేది
ఇప్పుడు పెరిగిన అంచనాలతో 4600 కోట్లతో ఈ టన్నెల్ను పూర్తి చేయొచ్చు.
ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదు.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయలేదు
కేసీఆర్ పదేళ్లలో
1 లక్షా 86 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు
అందులో 1 లక్షా 5 వేల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారు
కృష్ణాలో మన వాటా మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రా తరలించుకు పోతోంది
299 టీఎంసీలు చాలు అని ఆనాడు హరీష్ సంతకం పెట్టి వచ్చారు
మన వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్ లో దీనిపై మేం వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నాం
ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీలు తీసుకు వెళ్లే ప్రాజెక్టు ఎక్కడా లేదు
మేం అధికారంలోకి వచ్చాక పనులు మొదలు పెట్టాం
దురదృష్టవశాత్తు 8 మంది కార్మికులు చనిపోయారు...మాకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నంచేస్తున్నాం
ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు
హరీష్ రావు చిల్లర మాటలు మానుకోవాలి
తప్పులు చేసి అప్పులు చేసి దోపిడీ చేశారనే ప్రజలు మిమ్మల్ని పక్కనబెట్టారు
ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే ఇక్కడి ప్రజలు మమ్మల్ని క్షమించరు
ఎట్టి పరిస్థితుల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేస్తాం
ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్య తండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31 లోగా సమస్యలు పరిష్కరించే బాధ్యత మాది
ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేం
ఎన్ని అడ్డంకులు వచ్చినా తొలగొంచుకుని ప్రాజెక్టు పూర్తి చేసుకుందాం ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల ప్రజలకు నష్టం కలుగుతుంది

## ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి



రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 17 మంది మృతి చెందడం పట్ల రాష్ట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు క్యాబినెట్ సహచరులు వెంటనే స్పందించి ఇచ్చిన ఆదేశాలతో అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు చేపడుతున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపం, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొని జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు.
మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశించారు.. మృతుల కుటుంబాలకు కతన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రజాబలం

04 నవంబర్ 2025 మంగళవారం

# ఆలోచనా విధానం మారితే చాలు

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో 9 మంది మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండటం ఆందోళనకర విషయం. క్యూలైన్లలో తోపులాట జరగటం, అదే సమయంలో రెయిలింగ్ విరిగిపోవటం వల్ల ఈ విషాదం జరిగినట్టు సమాచారం. ఘటనాస్థలం నుంచి బయటకు వస్తున్న దృశ్యాలు అత్యంత భయానకంగా, విషాదకరంగా ఉన్నాయి.మహాకుంభ మేళా తొక్కిసలాట, దిల్లీ రైల్వే స్టేషన్?లో తొక్కిసలాట తిరుపతి క్యూ లైన్లలో తొక్కిసలాట, ఆర్సీబీ పరేడ్?లో తొక్కిసలాట నుంచి నేటి శ్రీకాకుళంలో జరిగిన ప్రమాదం వరకు.. ఈ ఏడాది అనేక విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఫలితంగా సెలవు దినాల్లో, పండుగ వేళల్లో ఆలయాలు, రద్దీ ప్రాంతాలకు వెళ్లాలంటేనే భయంగా ఉంటోంది.భారీ సమూహం కదలికలు అదుపుతప్పి.. కిందపడిపోయి, ఉక్కిరిబిక్కిరి అవ్వడం వీటి వల్ల ప్రజల్లో భయం పెరుగుతుంది. చిన్న స్థలంలో ఎక్కువ మంది కదిలేందుకు ప్రయత్నిస్తారు. రద్దీ పెరిగిపోతుంది. గందరగోళం తారస్థాయికి చేరుతుంది.పలు అధ్యయనాల ప్రకారం మన దేశంలో 79శాతం తొక్కిసలాటలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరుగుతుంటాయి! రద్దీని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నిర్మించిన కట్టడాలు కూలిపోవడం, బ్యారికెడ్లను సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, ఎంట్రీ-ఎగ్జిట్? చాలా ఇరుకుగా ఉండటం అనుకున్న దాని కన్నా ఎక్కువ మంది వచ్చినప్పుడు లేదా ఎక్కువ మంది రారు అనుకుని తక్కువ మందికి ఏర్పాట్లు చేసినప్పుడు, మేనేజ్? చేసేందుకు తగిన సిబ్బంది లేనప్పుడు, ఎగ్జిట్? పాయింట్లు ఎక్కువగా లేనప్పుడు. ఎవరైనా తప్పుడు వదంతులు వ్యాపించినప్పుడు. షార్ట్? సర్క్యూట్?, లైటింగ్? సరిగ్గా లేనప్పుడు, మంటలను అదుపుచేసేందుకు సరైన సెటప్? లేనప్పుడు గందరగోళం మొదలవుతుంది. వ్యవస్థలు సరిగ్గా ప్లాన్? చేయనప్పుడు, ప్రతిస్పందన ఆలస్యమైనప్పుడు, రియల్? టైమ్? మానిటరింగ్? లేనప్పుడు.పెద్ద సంఖ్యలో జనం గుమికూడినప్పుడు నియంత్రణను కోల్పోవడం, కొన్ని లోపాలు తొక్కిసలాటకు దారితీస్తున్నాయి. మతపరమైన సెంటిమెంట్లు, క్రమశిక్షణ లేకపోవడం, ఒక్కసారిగా జనం పోటెత్తడం వల్ల జన నియంత్రణ కష్టమవుతుంది.శిక్షణ పొందిన సిబ్బంది కొరత, సమన్వయం లేకపోవడం, సెక్టార్ల వారీగా సరిగ్గా మోహరించకపోవడం వంటివి అత్యవసర ప్రతిస్పందన ప్రయత్నాలను అడ్డుకుంటాయి. ఇరుకైన దారులు, బలహీనమైన వంతెనలు, అక్రమ ఆక్రమణలు వంటి అడ్డంకులను సృష్టించి, జనం ఒక్కసారిగా పోటెత్తడానికి దారితీస్తాయి. రియల్ టైమ్ క్రౌడ్ అనలిటిక్స్, జీపీఎస్ ట్రాకింగ్, ఏఐ ఆధారిత జన నియంత్రణ వ్యవస్థలు లేకపోవడం వల్ల సంక్షోభ ప్రతిస్పందన ఆలస్యం అవుతుంది చాలా మంది భక్తులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నారు. దీని కారణంగా పర్యవేక్షణ లేని జన ప్రవాహం పెరిగి, సామర్థ్యం మించిపోయే సమస్యలు వస్తున్నాయి.తొక్కిసలాట వంటి ఘటనలను నివారించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్?డీఎంఏ) పలు మార్గదర్శకాలను తెలియజేసింది.జన అంచనా, నిర్వహణ: అధికారులు ఆశించిన జన సమూహం పరిమాణాన్ని అంచనా వేయాలి, ప్రవేశ ద్వారాలను నియంత్రించాలి, పాదచారుల రద్దీని క్రమబద్ధీకరించాలి.మౌలిక సదుపాయాలు, భద్రత: పటిష్టమైన బ్యారికేడ్‌లు, అత్యవసర ఎగ్జిట్? మార్గాలు, తగినంత వెంటిలేషన్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.భద్రత, నిఘా: జన సమూహ కదలికలను పర్యవేక్షించడానికి సీసీటీవీ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, శిక్షణ పొందిన భద్రతా సిబ్బందిని మోహరించాలి.అత్యవసర సంసిద్ధత: తక్షణ ప్రతిస్పందన కోసం వైద్య బృందాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక యూనిట్లను వ్యూహాత్మకంగా నియమించాలి. భయభ్రాంతులకు లోనవకుండా ఉండేందుకు సైన్‌బోర్డ్‌లు, హెల్ప్‌లైన్ నంబర్‌లు, రియల్ టైమ్ డిజిటల్ అప్‌డేట్‌ల ద్వారా హాజరైన వారికి అవగాహన కల్పించాలి.తొక్కిసలాటలను నివారించడానికి వ్యవస్థాపరమైన మార్పులు, సాంకేతికతను జోడించడం చాలా కీలకం. ఇప్పుడు అత్యవసరం.కఠినమైన ముందస్తు నమోదు: ప్రవేశ పరిమితులను నియంత్రించడానికి తప్పనిసరి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను అమలు చేయాలి.అధునాతన ఏఐ పర్యవేక్షణ: రియల్ టైమ్ క్రౌడ్ విశ్లేషణ కోసం, రద్దీని అంచనా వేయడానికి, జన సంచయాన్ని నివారించడానికి ఏఐ, డ్రోన్‌లను ఉపయోగించాలి. జన మనస్తత్వం, అత్యవసర ప్రతిస్పందనలలో నైపుణ్యం ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని, వాలంటీర్లను మోహరించాలి.సెక్టార్ల వారీగా జన నిర్వహణ, వన్-వే కదలిక మార్గాలు, ప్రత్యేక అత్యవసర లేన్లను అమలు చేయాలి. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడానికి అధికారులు, భద్రతా సిబ్బంది, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి తరచుగా తొక్కిసలాట ప్రతిస్పందన డ్రిల్స్‌ను నిర్వహించాలి.నివారణ అనేది చికిత్స కంటే ఉత్తమం!" భవిష్యత్తులో తొక్కిసలాటలు జరగకుండా నిరోధించడానికి చురుకైన జన నిర్వహణ, సాంకేతికత జోడింపు, కఠినమైన నిబంధనలు కీలకం. సమర్థవంతమైన విధానాల అమలు, వివిధ ఏజెన్సీల సమన్వయం ప్రాణాలను కాపాడుతుంది, ప్రజల సమావేశాలను సురక్షితంగా నిర్వహిస్తుంది.

# హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం లోగోను ఆవిష్కరించిన గవర్నర్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ : ఈ సంవత్సరం డిశంబరు 19 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రసాద్ ఐమాక్స్‌లో జరగనున్న తొలి హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం లోగోను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ సోమవారం నాడు గవర్నర్ దర్బార్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రన్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ దర్శకులు సి ఉమా మహేశ్వరరావు, లఘు చిత్రోత్సవ నిర్వాహకులు దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిలిం స్టడీస్ ప్రిన్సిపల్ నందన్ బాబు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కార్యనిర్వహక అధికారి ప్రియాంకలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లఘుచిత్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా పలు చలనచిత్రోత్సవాలు జరుగుతున్నా ఈ స్థాయిలో అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం నిర్వహించబూనుకోవటం పట్ల గవర్నర్ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాద్ సంస్కృతీ సాంప్రదాయాలకు ఈ లోగో దర్పణం పడుతోందని ఆయన ప్రశంసించారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో హైదరాబాద్‌కు విశేషమైన స్తానం ఉందని, ఈ లఘుచిత్రోత్సవాల ద్వారా నగరం కొత్తదనాన్ని సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించిన ప్రాథమిక అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాలు కీలకమైన సాధనంగా మారాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దేశంలో ఈ స్థాయిలో లఘుచిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించటం ఇదే మొదటిసారని, రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ చలనచిత్ర యవనికలో ఓ ప్రాధాన్యత కలిగిన కేంద్రంగా అభివృద్ధి చేయటానికి ఈ లఘుచిత్రోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. రానున్న కాలంలో భారదేశంలోనే హైదరాబాద్‌ను చలనచిత్ర హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చలన చిత్ర అభివృద్ధి సంస్థ నిర్విరామంగా కృషి చేస్తోందని, దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఫిలిం స్క్రీన్‌లు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఆమె అన్నారు. ఈ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవాల నిర్వహణలో తెలంగాణ చిలన చిత్ర అభివృద్ధి సంస్థ ప్రధాన భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రెన్ సి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, డిశంబరు 19 నుండీ 21 మధ్య నిర్వహించబోతున్న ఈ లఘు చిత్రోత్సవాలు ఆధునిక ప్రపంచ సంస్కృతితో తెలంగాణ సంస్కృతి పెనవేసుకోవడానికి ఓ వేదికగా ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా సాంస్కృతిక ఉత్పత్తులు, లఘుచిత్రాలు నిర్మించే యువతకు ఈ ఉత్సవాలు అద్భుతమైన అవకాశాలను కల్పించనున్నాయని, ఈ సందర్భంగా సినీ రంగ నిపుణులతో జరిగే ప్యానెల్ చర్చల్లో చలన చిత్ర కౌశలానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించనున్నట్లు ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# కాళేశ్వరం కమీషన్ సొమ్ముతో బిఆర్ఎస్ కుట్ర

## కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూలదోయడానికి పన్నాగాలు

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాళేశ్వరం అవినీతి సొమ్ము

## -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి









కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బిఆర్ఎస్ అవినీతి చేసి సంపాదించిన లక్ష కోట్ల తో కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూలదోయడానికి పన్నాగాలు పన్నుతూ, అడ్డదారిన ఉపయోగిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డిఆరోపించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం రహమత్ నగర్ డివిజన్ లోని ఎస్. పి.ఆర్. హిల్స్ నుంచి జెండాకట్ట, కార్మికనగర్, వినాయకనగర్ తదితర ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళేశ్వరం కమీషన్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందన్నారు. ఆ అవినీతి సొమ్ముతోనే బిఆర్ఎస్ విచ్చలవిడిగా ప్రచారం చేస్తోందని ఆరోపించారు. 500 రోజుల్లో ప్రభుత్వానికి ఏమైనా జరగొచ్చునంటూ కేటీఆర్ చేసిన ప్రకటన హాస్యాస్పదం అన్నారు.రెండు సంవత్సరాలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వాన్నికూలదోసి 500 రోజుల్లో ఎలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అవినీతి సొమ్ము ఏరులై పారుతుందని, ఓడిపోతామని తెలిసి ఆపార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని అన్నారు. విజ్ఞులైన నియోజక వర్గం ఓటర్లు గత పదేళ్లలో ఆ నాటి ప్రభుత్వం ప్రజలకు , ఈ ప్రాంతానికి ఏమిచేసిందో గమనించాలన్నారు.అప్పుడు చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి నవీన్ యాదవ్ ను మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ మూడేండ్లతో పాటు మరో ఐదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని మంత్రి పొంగులేటి అన్నారు. అర్హులైన పట్టణ పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్‌లో చేరికలు:

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఎస్‌పీఆర్ హిల్స్‌లో బిఆర్ఎస్ నుంచిప్రేమ్ ఆధ్వర్యంలో200 మందియువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.బ్రహ్మశంకర్ నగర్‌లో బి. కళ ఆధ్వర్యంలో మహిళలుబిజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కండువాలు కప్పి ఆహ్వానించారు.

# పచ్చదనంతో ప్రకృతిని ఆరాధిద్దాంఅపోలో యూనివర్సిటీలో ఘనంగా కార్తీక వనసమారాధన

చిత్తూరు, నవంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీక వనసమారాధన కార్యక్రమంలో భాగంగా, ది అపోలో యూనివర్సిటీ ఎకో క్లబ్, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు సంయుక్తంగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.యూనివర్సిటీ ప్రాంగణంలోని వివిధ గార్డెన్లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు వెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం. పట్టాభి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?"ప్రకృతి పరిరక్షణకు, పచ్చదన విస్తరణకు ప్రతీకగా రాష్ట్ర ప్రభుత్వం వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ కవర్ సాధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా కొనసాగిస్తోంది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని ప్రకృతిని కాపాడాలి," అని పిలుపునిచ్చారు.తరువాత అతిథులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కార్తీక వ నసమారాధనపై వక్తృత్వ పోటీలు నిర్వహించగా, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో చిత్తూరు సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సి. కరణ్సింగ్, ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ హేమాద్రి రెడ్డి, ఎకో క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. ఎస్. ఫెరోజ్ బేగం, డీజీఎం(ఫెసిలిటీస్) అప్పారావు, అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌ఎస్ఎస్ వాలంటీర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక జూమ్ సమావేశం



త్రిపుల్ పెనాల్టీ వేయాలి
రవాణా శాఖ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ సీరియస్ గా యాక్టివ్ గా ఉండాలి..
ఘటన జరిగినప్పుడు దాడులే కాదు నిరంతరం యాక్షన్ ప్లాన్ ఉండేలా కఠినంగా వ్యవహరించాలి..

సమావేశంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి , జేటీసి లు , డీటీసీలు ,ఇతర రవాణా శాఖ అధికారులు..

రాష్ట్రంలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి ... ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..

ఈరోజు జరిగిన ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్నెస్ ఉన్నప్పటికీ ఇరుకు రోడ్డు డివైడర్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగింది.. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది..

వాహనాల స్పీడ్ లాక్ ఎంత వరకు అమలవుతున్నాయి చూడాలి.. దానిని బ్రేక్ చేస్తే

రవాణా శాఖ గౌరవాన్ని ప్రజల్లో ప్రభుత్వంలో పెంపొందించేలా ఉద్యోగులు పని చేయాలి
అందరూ ఎఫెక్టివ్ గా పని చేయాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
రవాణా శాఖ అధికారులు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను కంట్రోల్ చేయవచ్చు..
ప్రజలకు వేధింపులు లేకుండా రవాణా శాఖ నిబంధనల ప్రకారం వ్యవహరించాలి..
రవాణా శాఖ లో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు సీనియర్లు సమన్వయం చేసుకుంటూ పని చేయాలి

టిప్పర్ లారీలు ఇసుక, డస్ట్ తీసుకెళ్లేటప్పుడు టార్పలిన్ కప్పుకొని తీసుకోవాలి..
డీటీసీ ,ఆర్టీవో లు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలి
గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ధ్యానం తరలింపుకు ఉపయోగించే వాహనాలపై వేధింపులు వద్దు
కమర్షియల్ వాహనాలు , ప్రయాణికులను తరలించే వాహనాలు , మైన్స్ మినరల్స్ తరలించే వాహనాల్లో నిబంధనలు పాటించని వాహనాల్లో భారీ పెనాల్టీ తో పాటు కఠినచర్యలు తీసుకోవాలి..
నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు అందులో కార్గో సరుకులు తరలించిన కఠినంగా వ్యవహరించాలి ..
స్కూల్ బస్ ఫిట్నెస్ , హైర్ బస్ ఫిట్నెస్ ,ట్రక్కులు ,టిప్పర్ లు లారీలు వాటి ఫిట్నెస్ ఫర్మిట్ లపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి..
వచ్చే రోడ్ సేఫ్టీ మంత్ ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి.. దాని కన్నా ముందు ప్లాన్ ఆఫ్ యాక్షన్ అమలు చేయాలి..

# రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన గడ్డం ప్రసాద్ కుమార్

## ఇదొక దురదృష్టకర ఘటన. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా. మంత్రి శ్రీధర్ బాబు



**నవంబర్ 3, 2025 చేవెళ్ల (రంగారెడ్డి జిల్లా).** చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఈరోజు ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్
రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి మరియు కుమార్తె గడ్డం శ్రీ అనన్య తో కలిసి బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు అధికారులను అడిగి దుర్ఘటన వివరాలను తెలుసుకున్నారు.

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ....
ఉదయం మీర్జాగూడ వద్ద బస్సును టిప్పర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు, తీవ్రంగా గాయపడిన వారిని హైదరాబాద్ కు తరలించడం జరిగింది.
రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర పరిశ్రమలు, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలను పర్యవేక్షించారు.
మృతి చెందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం, RTC తరుపున 7 లక్షల రూపాయలు, గాయపడిన వారికి 2 లక్షల రూపాయలు నష్ట పరిహారం ప్రకటించింది.
హైదరాబాద్ బీజాపూర్ హైవే లో భాగమైన పోలీసు అకాడమీ నుండి మన్నెగూడ వరకు ఉన్న జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి, టెండర్ ప్రాసెస్ పూర్తి చేసినా గత ప్రభుత్వం పదేళ్లు నిర్లక్ష్యం చేయడం కారణంగానే రోడ్డు విస్తరణ జరుగలేదు.
ఈ రోడ్డు పనులు ప్రారంభించాలని నేను రెండు సార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ ని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
రోడ్డు విస్తరణకు సంబంధించి కొంతమంది ప్రకృతి ప్రేమికులు చెట్లను తొలగించవద్దంటూ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. అందుకే పనులు ఆలస్యం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కృషితో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు పరిష్కారం అయింది. మూడు రోజుల నుండి పనులు మొదలయ్యాయి. రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయించి సాధ్యమైనంత వరకు ఏడాది కాలంలోనే అందుబాటులోకి తెస్తాం.
మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను.
చేవెళ్ల ఏరియా ఆసుపత్రి దగ్గర మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు.
ఇదొక దురదృష్టకర ఘటన. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నా.
బాధితులకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం. మృతులకు రూ.7 లక్షల ఎక్స్ గ్రేషియాను అందించనున్నాం.
ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రులు, అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. వాస్తవ పరిస్థితి, ప్రమాదం జరిగిన తీరును మంత్రులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.
సీఎస్, డీజీపీ మొదలు యావత్తు యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యింది. నాతో పాటు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కూడా ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.
ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఇప్పటికే మెజిస్ట్రియల్ విచారణకు ఆదేశించడం జరిగింది. అలాగే... శాఖాపరమైన విచారణ కూడా ఆదేశించాం.

# పీఎంఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ




పేషెంట్ల కండీషన్‌ను మంత్రికి వివరించిన డాక్టర్లు.. ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపిన డాక్టర్లు..
ఒక్కరికి మాత్రమే హెడ్ ఇంజూరి అయిందని, మిగిలిన పేషెంట్లందరి కండీషన్ స్టేబుల్‌గా ఉందని వివరించిన డాక్టర్లు..
అందరికీ మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించిన మంత్రి
వైద్యానికి అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపిన మంత్రి
క్షతగాత్రులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించిన మంత్రి
బస్సు కండక్టర్‌తో మాట్లాడి యాక్సిడెంట్ జరిగిన తీరును తెలుసుకున్న మంత్రి

# మిర్జాగూడా ఘటనపై కేసీఆర్ సంతాపం



హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో ప్రయాణికులు దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# చంద్రబాబు, పవన్ కల్యాణ్‌గ్భ్రాంతి



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడవద్ద జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటన

రంగారెడ్డిమిర్జాగూడ బస్సు ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షలు, ఆర్టీసీ తరఫున రూ.2 లక్షల ఎక్స్ గ్రేషియా అందిచనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఘటనలో గాయపడినవారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్డు ప్రమాదంపై విచారణకు ఆదేశిస్తున్నట్లు పొన్నం తెలిపారు.

# మిర్జాగూడ బస్సు ప్రమాదం వద్ద ఉద్రిక్తత

చేవెళ్ల రంగారెడ్డి జిల్లా మిర్జాగూడాలో బస్సు ప్రమాద స్థలం వద్దకు చేరుకున్న చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. ప్రజలు ఎమ్మెల్యే కాలె యాదయ్య పైకి రాళ్లు ఎత్తుకున్నారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటు నినాదాలు చేసారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎందుకు ఆలస్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నిత్యం ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన పడ్డారు. నిరసనకారులను అడ్డుకున్న పోలీసులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. బస్సును ఇక్కడ నుండి తొలగించవద్దని అడ్డుకున్నారు. ఎమ్మెల్యే కాలయ్య ప్రమాద స్థలం నుండి కారు ఎక్కి వెళ్ళిపోయారు,.

# ఘటన స్థలం ను సందర్శించిన సబిత ఇంద్రారెడ్డి



ఈరోజు ఉదయం హైదరాబాద్ బీజాపూర్ రహదారిపై మీర్జాపూర్ వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద స్థలాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు పైలెట్ రోహిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తదితరులు సందర్శించారు.ప్రమాదానికి గల కారణాలను పరిశీలించిన అనంతరం, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.
మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై సీఎస్ రామకృష్ణారావు టెలికాన్ఫరెన్స్




రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మీర్జాగూడ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, మెరుగైన వైద్య సాయం కోసం బాధితులను హైదరాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు.
ప్రత్యేక అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచి బాధితులను వెంటనే ఆదుకోవాలని సీఎస్ సూచించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ , ఆర్టీసీ ఎండి నాగిరెడ్డి Tgsrtc , రవాణా శాఖ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండలం మీర్జా గూడ వద్ద జరిగిన బస్ ప్రమాదం పై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే యాదయ్య తో ఫోన్ లో మాట్లాడారు..
ఘోర రోడ్డు ప్రమాదం, బస్ ను కంకర టిప్పర్ ఢీ కొన్న సంఘటనపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు..
ప్రమాద తీవ్రత చాలా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంఘటన స్థలానికి వెళ్లి సహాయక చర్యలలో పాల్గొని అధికారులకు సహకరించాలని సూచించారు.

# విజయసాయిరెడ్డి ఎక్కడ...



నెల్లూరు, నవంబర్ 3, ఏపీలోఉవ్వెత్తున ఎగసిన చాలామంది నేతలు ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. వైసిపి హయాంలో ఒక వెలుగు వెలిగిన వారంతా వ్యూహాత్మక సైలెంట్ లో ఉన్నారు. మాజీమంత్రులు అనిల్ కుమార్ యాదవ్, ఆర్కే రోజా వంటి నేతలు గత కొద్ది రోజులుగా కనిపించడం లేదు. మొన్న ఆ మధ్యన రోజా మధ్య మధ్యలో బయటకు వచ్చి కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేసేవారు. అనిల్ కుమార్ యాదవ్ సైతం నెల్లూరు వచ్చి ప్రెస్ మీట్ లు పెట్టారు. కానీ ఇటీవల పెద్దగా కనిపించడం లేదు. వారిని అలా విడిచిపెడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన విజయసాయిరెడ్డి సందడి కూడా లేదు. ఎక్కడ ఉన్నారో ఎవరికి తెలియడం లేదు. కనీసం బహిరంగంగా కూడా కనిపించడం లేదు. మొన్న మధ్యన లిక్కర్ స్కాంలో విచారణకు పిలిచింది ప్రత్యేక దర్యాప్తు బృందం. అయితే తనకు పని ఉందని.. తరువాత వస్తానని చెప్పిన విజయసాయిరెడ్డి తర్వాత ఆచూకీ లేకుండా పోయారు. నెలలు గడుస్తున్నా విజయసాయి రెడ్డికి తీరిక దొరకలేదన్నమాట. అదే సమయంలో విజయసాయిరెడ్డిని సీట్ సైతం పట్టించుకోవడం మానేసింది.రాజకీయాల్లో దూకుడు తనం అంత మంచిది కాదని విజయసాయిరెడ్డి ద్వారా తెలుసుకోవచ్చు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు విజయసాయిరెడ్డి ఎగిరి పడేవారు. సోషల్ మీడియాలో చిన్న పెద్ద తేడా లేకుండా విరుచుకుపడేవారు. చంద్రబాబుతో పాటు లోకేష్ ను ఇష్టం వచ్చినట్లు తిట్టేవారు. చివరకు రామోజీరావును సైతం విడిచి పెట్టేవారు కాదు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణను అయితే బూతులు తిట్టేవారు. కానీ అదంతా అధికారంలో ఉన్నప్పుడు. ఇప్పుడు అధికారం కోల్పోయేసరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఏ పార్టీకి చెందని వ్యక్తిగా మిగిలిపోయారు.ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల అరెస్టులు జరిగాయి. కేసులు నమోదవుతున్నాయి. లిక్కర్ స్కామ్ కేసులో చాలామంది వ్యక్తులు లోపలికి వెళ్లారు. చివరకు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సైతం సుదీర్ఘకాలం జైలులోనే ఉండిపోయారు. ఇంకా సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి సైతం జైల్లోనే ఉన్నారు. ఆయనకు బెయిల్ లభించడం లేదు. ఇంకోవైపు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సైతం జైలు గోడలోనే ఉన్నారు. ఇంత జరుగుతున్నా విజయసాయిరెడ్డి అరెస్టు మాత్రం జరగడం లేదు. ఆయన జోలికి వెళ్లడం లేదు. జగన్ శిబిరంలో ఆందోళనకు అదే కారణం. అదే సమయంలో విజయసాయిరెడ్డి సేఫ్ జోన్లోకి వెళ్లిపోయారని అనుమానిస్తున్నారు. ఆయన నుంచి ఎటువంటి కదలికలు లేకపోవడంతో వైసిపిలో మరింత ఆందోళన పెరుగుతోంది.

# పీకేకు కింగ్ మేకర్ ఆశలు

పాట్నా, నవంబర్ 3, (న్యూస్ పల్స్) ప్రశాంత్ కిశోర్.. అలియాస్ పీకే.. దేశమంతటికీ తెలిసన పేరు.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు బాగా సుపరిచితం.. తెలంగాణలో ఒకసారి కేసీఆర్ పార్టీని, ఏపీలో వైఎస్ జగన్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చాడు. ఎన్నికల వ్యూహకర్తగా గుర్తింపు పొందిన పీకే.. తన సొంత రాష్ట్రం బిహార్‌లో రెండేళ్ల క్రితం జన్‌సురాజ్ పేరుతో సొంత పార్టీ పెట్టుకున్నాడు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. అన్ని పార్టీల గెలుపోటములను నిర్దేశించే పీకే.. తన పార్టీ గెలుపు ఓటములను మాత్రం అంచనా వేయడంలో విఫలమైనట్లే కనిపిస్తోంది. ఎందుకంటే.. ఈ ఎన్నికల్లో గెలిస్తే 150 సీట్లు వస్తాయి? ఓడితే 10 సీట్లు వస్తాయని పేర్కొనడమే ఇందుకు నిదర్శనం.బిహార్‌లో తొలి విడత ఎన్నికలు నవంబర్ 6న జరుగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండగా, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపాయి. ఆయన తాజా ఇంటర్వ్యూలో "మా పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది, కానీ ప్రజలు తిరస్కరిస్తే 10కి పరిమితం కావొచ్చు" అని పేర్కొన్నారు. ఈ స్పష్టత ఆయన ధీమా, అలాగే వాస్తవ స్పృహను సూచించింది.ఎన్నికలలో తాను ఎన్ని సీట్లు గెలుస్తారని అంచనా వేస్తున్నారని ప్రశ్నించగా, కిశోర్ సమాధానం రాజకీయ వ్యూహకర్తగా చెప్పారు. "జనసామాన్యుడు దీర్ఘకాల రాజకీయ నిరాశలో ఉన్నాడు. కొత్త ప్రత్యామ్నాయం గుర్తించడానికి విశ్వాసం అవసరం. జన్సురాజ్ ప్రజలలో అంచెలంచెలుగా నమ్మకం పెంచుకుంటోంది" అని ఆయన స్పష్టం చేశారు. అలాగే తన స్వీయ పోటీపై మాట్లాడుతూ, "నేనేం ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. కర్గాహర్ నుంచి పోటీ చేస్తానని చెప్పిను తప్పు, ఇంకా తేల్చలేదు" అని వ్యాఖ్యానించారు.బిహార్‌లో దశాబ్దాలుగా మహాఘట్‌బంధన్ (ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి), ఎన్‌డీయే (బీజేపీ ఆధ్వర్యం) కూటముల మధ్యే అధికారం మారుతోంది. కానీ కిశోర్ మాటల్లో "ఇప్పటికే బిహార్ ఓటర్ల మూడవ వంతు ఈ రెండు కూటములను ఇష్టపడడం లేదు" అని తెలిపారు. ఆయన అంచనా ప్రకారం, 160?170 నియోజకవర్గాలలో జన్‌జురాజ్ బలమైన పోటీ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక పీకే పొత్తుల అంశంపై గట్టి వైఖరిలో ఉన్నారు. "ఎన్నికల ముందు కానీ, తర్వాత కానీ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోం. ప్రజలు మాకు పూర్తి మద్దతు ఇవ్వకపోయినా, మా పాదయాత్ర, సామాజిక చైతన్య కార్యక్రమాలు కొనసాగుతాయి" అని స్పష్టం చేశారు. అయితే ఒకవేళ అస్పష్ట ఫలితాలు వస్తే, నేతలు పార్టీలు మార్చే పరిస్థితి తలెత్తవచ్చని వ్యాఖ్యానించారు. "అది వారి భయం, దౌర్భల్యం. నేను వారిని ఆపలేను" అని ఆయన వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది ? నవంబర్ 6, 11 తేదీల్లో. ఓట్ల లెక్కింపు నవంబర్ 14న చేపడతారు. ఫలితాల తర్వాత బిహార్ రాజకీయ పటంలో జన్ సురాజ్ పార్టీ నిజంగా మూడో శక్తిగా ఎదుగుతుందా లేదా అన్నది నిర్ణయాత్మకం కానుంది. ఇదే ప్రశాంత్ కిశోర్‌కు నాయకుడిగా తొలి పెద్ద పరీక్ష.. ఓట్ల ద్వారా ప్రజలు ఆయన కొత్త రాజకీయ ప్రస్థానానికి దారిచూపుతారో లేదో చూడాలి.

# కోట్లు ఖర్చు పెట్టినా... వాన చుక్క పడలేదు

న్యూఢిల్లీ, నవంబర్ 3, (న్యూస్ పల్స్) ప్రభుత్వాలు పెట్టుబడి పెడితే.. తద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరాలని, ఆదాయం రావాలని, పర్యాటకులను ఆకర్షించాలి అని భావిస్తాయి. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తాయి. బడ్జెట్ అంచనా వేస్తాయి. పనులు చేపట్టే కాంట్రాక్టర్/ఏజెన్సీ పనితీరు తెలుసుకుంటారు. తర్వాతే ముందుకు వెళ్తారు. అయితే ఢిల్లీ ప్రభుత్వం ఇవన్నీ చేసింది. కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టింది. కానీ ఫలితం మాత్రం తీవ్ర నిరాశపర్చింది. పెట్టుబడి అంతా ఆకాశంలో పోసిన పన్నీరైంది. కొన్నేళ్లుగా కాలుష్యంతో దేశ రాజధాని శీతాకాలంలో కాలుష్యంతో సతమతమవుతోంది. ప్రజలు వ్యాధులుబారిన పడుతున్నారు. దీంతో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఢిల్లీ ప్రభుత్వం రూ.3.2 కోట్లతో క్లౌడ్ సీడింగ్ ప్రాజెక్టును ప్రారంభించింది. ఐఐటీ కాన్పూర్ సహకారంతో మూడు ట్రయల్స్ నిర్వహించారు. అయితే, ఒక్క చుక్క వర్షం కూడా రాలేదు. అక్కడి వాతావరణంలో తక్కువ మేఘాల తేమ (10?20%) ఉన్న కారణంగా ఈ ప్రయోగం విఫలమైంది. సాధారణంగా క్లౌడ్ సీడింగ్‌కు 50% పైగా తేమ అవసరం అని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.ప్రతి ట్రయల్‌కి సాధారణంగా రూ.35?64 లక్షలు ఖర్చు అయ్యింది. మొత్తం 9 ట్రయల్స్ కోసం రూ.3.21 కోట్లు కేటాయించింది ఢిల్లీ ప్రభుత్వం. ఇది విఫలమైనా ఇంకా మరో ప్రయోగాల కోసం ప్రణాళికలు కొనసాగడం విమర్శలకు దారితీస్తోంది. ఖర్చు చేసినప్పటికీ, ఎలాంటి వర్షం లేకపోవడం నిరాసక్తత కలిగించింది. పరిశోధన సంస్థలు ఈ విధానం తాత్కాలికమే అని స్పష్టం చేశాయి. వర్షం కురిస్తే చిన్నకాలం కాలుష్యం తగ్గొచ్చు, కానీ మళ్లీ రెండు రోజుల్లో కలుషిత స్థాయి పెరుగుతుంది. ఇందులో పెట్టుబడి పెడితే, అసలు కాలుష్య మూలాలను పరిష్కరించేందుకు దృష్టి దూరమవుతుందని పేర్కొంటున్నారు.ప్రభుత్వ వ్యూహంలో రాజకీయ ఆధిపత్యం ఎక్కువగా కనిపిస్తోంది. ఢిల్లీ కాలుష్యానికి క్రమంగా పరిష్కారం లభించాలంటే, వాస్తవికంగా ప్రాథమిక కాలుష్య మూలాలపై దష్టిసారించాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. అంతిమంగా, కృత్రిమ వర్ష ప్రయోగాలు ఢిల్లీ కాలుష్యాన్ని తరచూ తగ్గించలేకపోవడం ఖర్చుతో కూడుకున్న ఆశప్రయత్నంగా మిగిలింది

# గోల్డన్ గేట్ వేగా షాద్ నగర్

మహబూబ్ నగర్, నవంబర్ 3, హైదరాబాద్ నుంచి కేవలం 25 నిమిషాల దూరంలో ఉన్న షాద్‌నగర్, ఒకప్పుడు గ్రామీణ ప్రాంతంగా ఉండేది. ఇప్పుడు అది తెలంగాణ రియల్ ఎస్టేట్ 'గోల్డెన్ గేట్‌వే'గా మారిపోతోంది. రీజనల్ రింగ్ రోడ్ , ఫార్మా సిటీ, మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్, అమెజాన్ వేర్‌హౌస్ వంటి భారీ ప్రాజెక్టులు షాద్‌నగర్‌ను రాకెట్‌లా ఎగసిపడేలా చేస్తున్నాయి.నిపుణుల అంచనా ప్రకారం, 2025లో భూమి ధరలు 15-20% పెరుగుతాయి. గత ఏడాది 16.1% పెరుగుదల సాధించింది. ఈ బూమ్‌కు ముఖ్య కారణం ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్. ఖీఖీఖీ షాద్‌నగర్ దగ్గర పాస్ అవుతూ, లాజిస్టిక్స్ మరియు రెసిడెన్షియల్ హబ్‌గా మార్చుతోంది. ఫార్మా సిటీలో డా.రెడ్డీస్, నాట్కో, ఓౕఔ ల్యాబ్స్ వంటి కంపెనీలు 50,000కు పైగా ఉద్యోగాలు సృష్టిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ ఐ ప్రొఫెషనల్స్ ఇన్‌ఫ్లోను పెంచుతోంది.ధరలు ఇప్పుడు చాలా అఫోర్డబుల్‌గా ఉన్నాయి. ఓపెన్ ప్లాట్లు రూ.2,500 నుంచి రూ.5,000 వరకు స్క్వేర్ యార్డ్‌కు లభిస్తున్నాయి. వచ్చే ఏడాది కల్లా రూ.4,000-రూ.7,000కు చేరతాయని అంచనా. విల్లాలు రూ.80 లక్షలు నుంచి రూ.1.5 కోట్లు, 2ఃఊఖ ఫ్లాట్లు రూ.35-రూ.50 లక్షలు ఉన్నాయి. హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తున్న కొద్దీ ధరలు వేగంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## వెంగళరావు నగర్ లో బీఆర్ఎస్ ర్యాలీ

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఎక్కడ చూసినా మళ్ళీ కేసీఆర్ రావాలి, సునితమ్మను గెలిపిస్తాం అని స్థానికులు చెపుతున్నారు. ర్యాలీకి స్థానికులు స్వచ్ఛందంగా వచ్చి పాల్గొంటున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి తెలిపారు..సోమవారం ఉదయం వెంగళ రావు నగర్ డివిజన్ కృష్ణకాంత్ పార్క్ నుండి ప్రారంభం అయిన ర్యాలీలో వేలాది మంది స్థానికులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా బారి మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది.

# అమెరికాకు 62 వేల కోట్ల నష్టం
# ఒడిదుడుకుల్లో ఆర్థికం

న్యూయార్క్, నవంబర్ 3, (న్యూస్ పల్స్) ఏ ముహూర్తంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాడో తెలియదు గాని.. ఆ దేశానికి ఏది కూడా కలిసి రావడం లేదు. ఆంక్షలు.. సుంకాలు.. ప్రపంచ దేశాలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్నాడు ట్రంప్. ఒక రకంగా ప్రత్యక్ష నరకం అంటే ఏమిటో చూపిస్తున్నాడు. వాస్తవానికి ట్రంప్ విధిస్తున్న సుంకాలవల్ల ప్రపంచ దేశాల కంటే అమెరికాకే నష్టం ఎక్కువగా జరుగుతోంది. ఈ విషయాన్ని ట్రంప్ గుర్తించడం లేదు.
ఏమాత్రం లెక్కలోకి తీసుకోవడం లేదు.ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు ప్రపంచ దేశాలను ఇబ్బంది పెడుతోంది. అమెరికాలోని విపక్ష పార్టీల నేతలు కూడా ట్రంప్ తీరు పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా అమెరికాలో కీలక బిల్లుల విషయంలో విపక్ష పార్టీ నిరసన వ్యక్తం చేసింది. బిల్లుల విషయంలో అధికార పార్టీ తీసుకొచ్చిన విధానాలకు వ్యతిరేకంగా స్వరం వినిపించింది. దీంతో అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం షట్ డౌన్ అనే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. గడిచిన 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. దీనివల్ల అమెరికాలో ఏకంగా 62,000 కోట్ల సంపద ఆవిరి అయిపోయింది.పరిస్థితి ఇలాగే కొనసాగితే 11 బిలియన్ డాలర్ల సంపద ఆవిరి అయిపోతుందని కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ పేర్కొంది. ఈ షట్ డౌన్ చాప కింద నీరు లాగా విస్తరిస్తోందని ఆర్థిక రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ బలహీనంగా మారిపోవడం వల్లే ఇదంతా జరుగుతోందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. ఇది ఊహించిన దానికంటే అతిపెద్ద సమస్యగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలో 1981 నుంచి షట్ డౌన్ అనేది కొనసాగుతూ వస్తోంది. అమెరికా ప్రభుత్వం ఇప్పటివరకు 10 సార్లు మూతపడింది. అమెరికాలో ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత 2018 -19 కాలంలో దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. అమెరికా దేశ చరిత్రలోనే అతిపెద్ద సుదీర్ఘమైన మూసివేత అని అక్కడి నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం చట్టసభ సభ్యుల మధ్య ఏమాత్రం రాజ కుదరడం లేదు. ఈ ప్రకారం తీసుకుంటే గత రికార్డును ఈసారి చోటు చేసుకున్న షట్ డౌన్ బద్దలు కొడుతున్న అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే అమెరికా జాబ్ మార్కెట్ చాలా బలహీనంగా ఉంది. షట్ డౌన్ ప్రభావం జాబ్ మార్కెట్ మీద తీవ్రతగా అనిపిస్తోంది. ఆర్థిక విధానాలు ఏమాత్రం బాగోలేదు. పైగా రాజకీయంగా కూడా ట్రంప్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.
దీంతో కంపెనీలు పెట్టుబడి పెట్టే విషయంలో ఆలోచిస్తున్నాయి. మిగతా కంపెనీలు కృత్రిమ మేధ, ఆటోమేషన్ మీద ఆధారపడుతున్నాయి. ఇవన్నీ కూడా ఉద్యోగులకు నరకం చూపిస్తున్నాయి.

# ఇంద్రప్రస్థగా న్యూఢిల్లీ...

న్యూఢిల్లీ, నవంబర్ 3, (న్యూస్ పల్స్) దేశ రాజధాని ఢిల్లీ పేరు మారే చాన్స్ ఉందా? ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలంటూ ఇప్పటికే విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. లేటెస్టుగా భారతీయ జనతా పార్టీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ ఇదే డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ. వందల వేల ఏళ్ల చరిత్ర ఉన్న చారిత్రక నగరం. మనకు స్వాతంత్ర్యం రాకముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీషర్లు, అంతకుముందు మొఘల్స్, అంతకుముందు ఢిల్లీ సుల్తానేట్, ఇంకా ముందు పృధ్వీరాజ్ చౌహాన్ లాంటి రాజపుత్ర వీరులు ఢిల్లీ రాజధానిగా పరిపాలించారు. చరిత్ర పొరలను తవ్వుకుంటూ వెళితే, ఇది మహా భారత కాలానికి చేరుతుందని చెబుతారు. భారతంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ ఇదేనని హిందువుల నమ్మకం.ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, అది మన దేశ చారిత్రక, సాంస్కృతిక, నాగరికత మూలాలను ప్రతిబింబిస్తుందని బీజేపీ ఎంపీ ఖండేల్వాల్ చెబుతున్నారు. ఓల్డ్ ఢిల్లీ రైల్వేస్టేషన్, అంతర్జాతీయ విమానాశ్రయాల పేర్లను కూడా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ రాజధానిలో పాండవుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈమేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. మహా భారత కాలంలో పాండవులు పరిపాలించిన ఇంద్రప్రస్థ?ఇప్పటి ఢిల్లీ నగరంగా మారిందని హిందూ సంఘాలు చెబుతున్నాయి.ఢిల్లీ పేరు మార్పు డిమాండ్‌కు మద్దతుగా వాళ్లు కొన్ని రీజన్లు చెబుతున్నారు. యమునా తీరంలో ఇంద్రప్రస్థ నగరం నిర్మాణం జరిగిందని, పాండవుల కోసం దేవశిల్పి విశ్వకర్మ దీన్ని నిర్మించారని మహా భారతం చెబుతోంది. ఇక ఢిల్లీలోని పురానా ఖిల్లా ప్రాంతమే ఇంద్రప్రస్థ అని హిందుత్వ సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. ఢిల్లీ నగర మూలాలు ఇంద్రప్రస్థలో ఉన్నాయనే వాదనను వాళ్లు ముందుకు తెస్తున్నారు. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చడం ద్వారా, దేశ చారిత్రక, సాంస్కృతిక మూలాలను కాపాడవచ్చనే వాదన వినిపిస్తున్నారు ఇప్పుడు ఢిల్లీలో బీజేపీ అధికారంలో ఉంది. అటు కేంద్రాన్ని కూడా బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే పరిపాలిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఢిల్లీ పేరును ఇంద్రప్రస్థగా మార్చాలనే డిమాండ్‌పై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# సగం పూర్తయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు

సికింద్రాబాద్, నవంబర్ 3, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రపంచస్థాయి సౌకర్యాలతో రూపుదిద్దుకుంటోంది. రూ. 714.73 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.
ఈ అభివృద్ధిలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ-లెవల్ కార్ పార్కింగ్, ఎయిర్ కాంకోర్స్, ట్రావెలేటర్‌తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ల వంటి అత్యాధునిక పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా నిలుస్తుంది.తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి సౌకర్యాలతో రూపుదిద్దుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన ప్రతిష్టాత్మక 'అమృత్ భారత్ స్టేషన్' పథకంలో భాగంగా... ఈ స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు దాదాపు సగం పూర్తయ్యాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం ట్విట్టర్ వేదికగా ఈ ప్రాజెక్టు పురోగతిని వెల్లడించారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ. 714.73 కోట్లు వ్యయం చేస్తోంది. మంత్రి కిషన్ రెడ్డి ఇచ్చిన తాజా సమాచారం ప్రకారం.. ఈ మహత్తర ప్రాజెక్టులో ఇప్పటివరకు 46 శాతం పనులు పూర్తయ్యాయి . ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణలో రైల్వే మౌలిక సదుపాయాలను ఆధునికీకరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారుఈ ప్రాజెక్టు పూర్తయితే .. రైల్వే నెట్‌వర్క్ మరింత బలపడటంతో పాటు.. ప్రయాణికులకు అత్యాధునిక, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. అంతే కాకుండా.. ప్రస్తుతం అక్కడ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పార్కింగ్ స్థలం లేకపోవడం.. దుమ్ము, ధూళితో స్టేషన్ కు రావాలంటేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి.ఇక వాటికి త్వరలోనే చెక్ పెట్టే విధంగా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి.
ఈ పనులు పూర్తయితే సికింద్రాబాద్ స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే కేంద్రాల్లో ఒకటిగా నిలవనుంది. అమృత్ భారత్ స్టేషన్ పథకం ద్వారా పాత నిర్మాణాలను మరమ్మతు చేయడమే కాకుండా.. సరికొత్త నిర్మాణాలను చేపట్టడం ద్వారా స్టేషన్‌ను పూర్తిగా పునర్నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో ఇప్పటికే రైల్వే ప్లాట్‌ఫాం భవనం పూర్తయింది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు వివరాలు ఇలా ఉన్నాయి.బేస్‌మెంట్, సౌత్ మెయిన్ బిల్డింగ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇది స్టేషన్‌కు ప్రధాన ముఖద్వారంగా నిలవనుంది. బేస్‌మెంట్‌తో కూడిన నార్త్ మెయిన్ బిల్డింగ్, నార్త్ వైపు మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ పనులు జరుగుతున్నాయి.
ఇది వాహనాల పార్కింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించనుంది. ప్రయాణికులు సులభంగా ప్లాట్‌ఫాంలను చేరుకునేందుకు వీలుగా ఎయిర్ కాంకోర్స్ నిర్మాణం జరుగుతోంది.అలాగే.. ప్లాట్‌ఫాంలపై కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం ఏర్పాటు పనులు పూర్తయితే ఎండ, వర్షం నుండి ప్రయాణికులకు రక్షణ లభిస్తుంది. కాజీపేట్ వైపు, హైదరాబాద్ వైపు రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మిస్తున్నారు.
వీటితో పాటు.. స్టేషన్ వెంట ఫుట్ ఓవర్ బ్రిడ్జ్-కమ్ ట్రావెలేటర్ ఏర్పాటు చేయడం అనేది ప్రయాణికుల సౌకర్యాన్ని మార్చనుంది. ఈ మొత్తం మౌలిక సదుపాయాల కల్పనతో సికింద్రాబాద్ స్టేషన్.. తెలంగాణకు ప్రవేశ ద్వారంగా అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు.

# జూబ్లీని శాసించనున్న యువత

హైద్రాబాద్, నవంబర్ 3, జూబ్లీహిల్స్ బైపోల్ రాజకీయం హీటెక్కింది. రోజురోజుకు అధికార, ప్రతిపక్షాలు విమర్శలతో ప్రచారాన్ని మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది మూడు ప్రధాన పార్టీలు మరింత జోరుగా రంగంలోకి దిగాయి. ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక అంశం యువతే కావచ్చని నిపుణులు అంటున్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం.. నియోజకవర్గంలోని 4,01,365 మంది ఓటర్లలో యువత కూడా భారీగానే ఉన్నారు.1,30,042 మంది 18 నుంచి 35 సంవత్సరాల వయసు గలవారు, ఇందులో దాదాపు 85 శాతం మంది విద్యావంతులు. మరో 46,716 మంది ఓటర్లు 36 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు ఉన్నారు.ఈ ఓటర్లను ఆకర్శించడానికి రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు ఐటీ నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సోషల్ మీడియాపై పట్టు ఉన్న టీమ్స్‌ను నియమించుకున్నాయి. యువతను చేరుకునేందుకు ఉన్న మార్గాల కోసం భారీగా ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంమది. యువత కోసం కార్యక్రమాలను కూడా ప్లాన్ చేస్తున్నాయి. యువత సోషల్ మీడియాలో చురుగ్గా ఉండటంతో, డిజిటల్ ప్రచారాలను వేదికగా చేసుకుంటున్నాయి పార్టీలు.మె?త్తం ఓటర్లలో 1,53,848 మంది 40 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసుగల ఓటర్లు కూడా కీలలక పాత్ర పోషిస్తారు. ఇందులో జీతాలు పొందే ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. దాదాపు 62,499 మంది ఓటర్లు 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు.మధ్య వయస్కులైన ఓటర్లను ఆకర్శించేందుకు పార్టీలు సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నాయి. పాలక పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గురించి చెబుతోంది. బీఆర్ఎస్ పార్టీ తమ హయాంలోని కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను గుర్తు చేస్తోంది. ఇక బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది.పోలింగ్‌కు కేవలం కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో ప్రచారం ఊపందుకుంది. 30 నుంచి 39 వయసు గల వారిలో 96,185 మంది ఓటర్లు ఉన్నారు. 40 నుంచి 49 సంవత్సరాల వయస్సు గలవారు 87,492, 50 నుంచి 59 మధ్య 67703 మంది ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయసు ఓటర్లు 12,380 మంది ఉన్నారు. 20 నుంచి 29 ఏళ్ల వయస్సు వారు 72540 మంది ఓటర్లు ఉన్నారు.ఈ మేరకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను రచిస్తున్నాయి. విద్యార్థులు, మె?దటిసారి ఓటర్లు నేరుగా చేసుకోవడానికి యూత్ టీమ్స్‌ను ఏర్పాటు చేశాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో యువత ఓట్లు చాలా కీలకం కానున్నాయి. దీంతో రాజకీయ పార్టీలు వారిని ప్రసన్నం చేసుకుంటున్నాయి.

# కేబినెట్ నుంచి ఆ ముగ్గురుఔట్

హైద్రాబాద్, నవంబర్ 3, సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో భారీ మార్పులకు ముహూర్తం దగ్గర పడుతుందా.? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడింట్‌గా ఉన్న అజారుద్దీన్‌ను..జూబ్లీహిల్స్ బైఎలక్షన్ ఈక్వేషన్‌లో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ..చకాచకా అజార్‌ను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఇక ఇప్పుడు అజారుద్దీన్ రాకతో..ఇక క్యాబినెట్‌లో మిగిలిన ఖాళీలు రెండే. వాటిని కూడా భర్తీ చేయాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారట. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలతర్వాత..పూర్తిస్థాయి క్యాబినెట్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారట రేవంత్ రెడ్డి. అజార్ ఎంట్రీకి ముందున్న మూడు బెర్తుల పీటముడిని.. ఇప్పుడు రెండింటికి తగ్గించారు. అయితే కొత్తగా ఇద్దరిని క్యాబినెట్‌లోకి తీసుకునే సమయంలోనే మంత్రివర్గ ప్రక్షాళన చేయాలని కూడా రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. ఇందుకోసం హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నట్లు టాక్. ప్రస్తుతం ఉన్న మంత్రుల పనితీరు ఆధారంగా..చేరికలు-తీసివేతలు ఉంటాయన్న ప్రచారం సాగుతోంది. ఇప్పటికే మంత్రుల వర్క్ ప్రోగ్రెస్‌పై ఢిల్లీకి రిపోర్టులు చేరినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు పోస్టులు దక్కేదెవరికి అన్నదానిపై ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో చర్చ జరుగుతోంది. మంత్రి పదవి ఆశావహుల లిస్ట్ పెద్దగానే ఉంది. అయితే అమాత్య రేసులో ఉన్న ఇద్దరు సీనియర్ నేతలను రేవంత్ రెడ్డి..వ్యూహాత్మకంగా సైడ్ చేశారన్న టాక్ వినిపిస్తోందిసుదర్శన్‌రెడ్డికి క్యాబినెట్ హోదాతో ప్రభుత్వ సలహాదారు పదవి ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌ను చేశారు. అలా ఇద్దరిని క్యాబినెట్ రేస్ నుంచి తప్పించినట్లు అయిందన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి రేసులో ఉన్నారు. రాజగోపాల్ రెడ్డికి అధిష్టానం హామీ ఇచ్చి ఉండటంతో ఆయనకు దాదాపుగా క్యాబినెట్ బెర్త్ ఖాయమంటున్నారు. ఇక మిగతా వారికి చీఫ్ విప్‌తో పాటు ఇతర పదవులను కట్టబెడుతారని అంటున్నారుఅయితే క్యాబినెట్ ప్రక్షాళనలో భాగంగా..ఇద్దరు లేదా ముగ్గురి పదవి ఊస్ట్ అయ్యే అవకాశం ఉందట. ఇద్దరు బీసీ, ఒక ఓసీ మంత్రిని తప్పించి..వారి స్థానంలో అదే..సామాజిక సమీకరణలు కలిసి వచ్చేలా..కొత్తవారికి చోటు కల్పిస్తారని అంటున్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి..ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వారిని క్యాబినెట్‌లోకి తీసుకుంటారట.నిజామాబాద్ నుంచి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఛాన్స్ దక్కొచ్చంటున్నారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని క్యాబినెట్‌లోకి తీసుకుంటే..ఆయన సోదరుడు వెంకట్ రెడ్డిని తప్పించే అవకాశం లేకపోలేదట.

దీంతో తమ్ముడి కోసం అన్న మంత్రి పదవి త్యాగం చేయడం తప్పదా.? అన్న చర్చ మొదలైంది. త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణ..ఇప్పటినుంచే కొందరిలో గుబులు రేపుతుంటే..మరికొందరిలో మాత్రం ఆశలు రేపుతోంది. అదృష్టం వరించేదెవరికో.? ఉన్న పదవి ఊస్ట్ అయ్యేదెవరిదో వేచి చూడాలి మరి.

# కోమటిరెడ్డి ఎక్కడా.

హైద్రాబాద్, నవంబర్ 3, సీఎం నుంచి మంత్రుల వరకు..ఎమ్మెల్యేల నుంచి కార్పొరేషన్ ఛైర్మన్ల వరకు..హస్తం పార్టీ చోటామోటా లీడర్లు అంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో ఉన్నారు. ఆ ఒక్క ఎమ్మెల్యే మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఏ నేత ప్రచారంలో పాల్గొనకపోయినా ప్రశ్నిస్తున్న పార్టీ పెద్దలు..ఆ ఎమ్మెల్యేకు ఫోన్ చేయాలంటేనే జంకుతున్నారట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కాంగ్రెస్ లీడర్లు ఫుల్ బిజీగా ఉన్నారు. మంత్రులతో మొదలుకొని, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, క్యాడర్ మొత్తం రంగంలోకి దిగి గల్లీలు, బస్తీలను చుట్టేస్తున్నారు. ఒక్కొక్క డివిజన్‌కు ఇద్దరు మంత్రుల చొప్పున మొత్తం ఏడు డివిజన్లకు 14 మంది మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలందరికి, కార్పొరేషన్ ఛైర్మన్లు క్యాంపెయిన్ చేస్తున్నారు. కానీ ఒకే ఒక్క ఎమ్మెల్యే ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. ఆయనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిఇప్పటివరకు ఆయన జూబ్లీహిల్స్‌వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఎన్నికల ఆపరేషన్‌లో రాజగోపాల్ రెడ్డి స్ట్రాటజీ సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో టాక్. అందుకే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఒక్కొక్క పార్లమెంట్ స్థానాన్ని మంత్రులకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తే..కేవలం ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్ రెడ్డికి భువనగిరి పార్లమెంట్ బాధ్యతలు ఇచ్చారు. భువనగిరి పార్లమెంట్ సీటును గెలిపించాల్సిందిగా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి .. రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారు. రాజగోపాల్ రెడ్డి చార్జ్ తీసుకున్నాకే..భువనగిరిలో పరిస్థితి కాంగ్రెస్ వైపు టర్న్ అయినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతుంటారుభువనగిరి పార్లమెంట్ సీటు గెలిచిన తర్వాత రాజగోపాల్ రెడ్డి పార్టీపై ప్రెజర్ పెంచారు. మంత్రి పదవి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని పట్టుబడుతున్నారు. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి విషయంలో పలుసార్లు అధిష్టానం దగ్గర కూడా చర్చలు జరిగాయి. రెండోసారి మంత్రివర్గ విస్తరణ సందర్భంగా రాజగోపాల్‌కు బెర్త్ ఖాయమన్న టాక్ వినిపించింది. కానీ సామాజిక సమీకరణాలు, జిల్లాలో పొలిటికల్ ఈక్వేషన్స్ వర్కౌట్ కాకపోవడంతో రాజగోపాల్ రెడ్డికి ఛాన్స్ దక్కలేదు. అప్పటి నుంచి రాజగోపాల్ రెడ్డి గుర్రుగా ఉంటున్నారు.ఛాన్స్ దొరికినప్పుడల్లా ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌ను ఇరుకున పెట్టేలా కామెంట్స్ చేస్తున్నారు. తనకు మంత్రి పదవి రాకుండా సీఎం రేవంతే అడ్డుపడుతున్నారంటూ ఆరోపించారు. పార్టీపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు మునుగోడులో మంత్రి రాజగోపాల్ రెడ్డి అంటూ అనుచరులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. విద్యాశాఖ మంత్రి రాజన్న అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు ఆయన ఫ్యాన్స్. పైగా ఇప్పుడు రాజన్న అప్‌కమింగ్ సీఎం అంటూ కొత్త ప్రచారం మొదలుపెట్టారు.ఇదంతా ఒక ఎత్తయితే..లేటెస్ట్‌గా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో మైనారిటీ కోటాలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆలోచనకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విస్తరణలో కేవలం అజారుద్దీన్ ఒక్కరికి మాత్రమే పరిమితం చేయడంతో రాజగోపాల్ రెడ్డికి మరింత ఆగ్రహం తెప్పించిందట. రెండోసారి జరిగిన మంత్రి వర్గ విస్తరణ సందర్భంగా నెక్స్ట్ అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారట. అప్పట్లో స్వయంగా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాజగోపాల్‌రెడ్డికి సర్దిచెప్పారు. కానీ ఇప్పుడు కూడా తనకు ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదంటూ ఫైర్ అవుతున్నారు.ఈ విషయంలో రాజగోపాల్ రెడ్డి లేవనెత్తుతున్న అంశాలకు తెలంగాణ ముఖ్యనేతల దగ్గర సమాధానం లేదంటున్నారు.

అందుకే ఆయన జూబ్లీహిల్స్ ప్రచారానికి దూరంగా ఉంటున్నా.. ఎవరూ ఏమీ అడగలేకపోతున్నారట. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను పూర్తిగా మానిటర్ చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా రాజగోపాల్‌రెడ్డికి ఫోన్ చేయాలంటే కూడా ఆలోచిస్తున్నారట. రాజగోపాల్ రెడ్డిని బుజ్జగించి ఎన్నికల ప్రచార రంగంలోకి దింపుతారా? లేక లైట్ తీసుకొని వదిలేస్తారా అనేది చూడాలి.

# కొత్త లుక్ లో కవితక్క

హైద్రాబాద్, నవంబర్ 3, త రాజకీయ కుంపటి పెట్టుకునేందుకు రెడీ అవుతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత..జనం బాట పేరుతో జిల్లాల పర్యటన చేస్తున్నారు. ప్రతీ జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటిస్తూ సామాన్య జనాన్ని కలిసి వారి కష్టాలు తెలుసుకుంటూనే అక్కడ మేధావులతో ప్రత్యేకంగా సమావేశం అవుతున్నారు కవిత.అయితే జిల్లాల బాటలో కవిత లుక్ సమ్ థింగ్ స్పెషల్‌గా ఉండటం ఆసక్తికరంగా మారింది. జాగృతి జనం బాటలో పాల్గొంటున్న కవిత తన స్టైల్‌ను పూర్తిగా మార్చేసి న్యూలుక్‌లో కనిపిస్తున్నారు. ఆమె ప్రస్తుత కట్టు, బొట్టు శైలి..ఇలా అన్నింటిలో స్పష్టమైన ఛేంజ్ కనిపిస్తోంది. గతంలో కవిత ఎక్కడికెళ్లినా దర్పం, హంగు, ఆర్భాటం కనిపించేవి. కానీ ఇప్పుడు ఇవేవి లేకపోగా సింప్లిసిటీకి ప్రయారిటీ ఇస్తున్నారట. మొన్నటి వరకు ఖరీదైన చీరలు, చేతికి కాస్ట్‌లీ వాచ్, మ్యాచింగ్ కాస్మోటిక్స్..ఇలా అన్నింట్లోనూ తనకంటూ ప్రత్యేకతను చాటుకునేవారు కవిత. ఓ సందర్భంలో తాను ధరించే వాచ్ ధర ఇరవై ఐదు లక్షలు ఉంటుందని కూడా కవిత చెప్పడం చర్చకు దారితీస్తోంది. ఇక ఖరీదైన పట్టు చీరలు, స్టైలిష్ చెప్పులు, విదేశాల నుంచి తెప్పించుకున్న కాస్మోటిక్స్..ఇలా ప్రతీది ప్రత్యేకంగా కనిపించేంది. ఒక రోజులో రెండు మూడు కార్యక్రమాల్లో పాల్గొనాల్సి వస్తే ఎప్పటికప్పుడు మేకోవర్ మార్చేసేవారు కవితఅయితే ఇప్పుడు కవిత లుక్‌లో మార్పు వచ్చింది. ఆమె జడ వేసే స్టైల్ నుంచి చెప్పుల వరకు అన్నింట్లోనూ కొట్టొచ్చినప్పుడు మార్పు కనిపిస్తోంది. పట్టు చీరలు ధరించే కవిత ఇప్పుడు చేనేత చీరలు కట్టుకుంటోంది. చేనేత చీరలు కడుతూ చేనేత కార్మికులకు మద్దతుగా నిలుస్తున్నట్లు సందేశం పంపిస్తున్నారట. ఇంతకు ముందున్న హెయిర్ స్టైల్ ను పూర్తిగా మార్చి పాత కాలం స్టైల్లో కొప్పు పెట్టుకుంటున్నారు కవిత.తెలంగాణ పల్లెటూరి సంస్కృతిలో కొప్పుకు ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకునే ఆమె కొప్పును ఎంచుకున్నారట. ఇక ఇంతకు ముందులాగా ఖరీదైన వాచీలు ధరించడం లేదామె. కేవలం మట్టి గాజులను వేసుకుంటోంది. కవిత బొట్టు పెట్టుకునే విధానంలోనూ మార్పు కనిపిస్తోంది.

తెలుగుదనంతో పాటు నార్త్ స్టైల్‌లో బొట్టు పెట్టుకుంటున్నారామె. ఇలా తన లుక్‌నే మార్చేశారు కవిత. సింప్లిసిటీలోకి వచ్చేశారు. అంతేకాదు ఆమె నడక, ప్రజలకు అభివాదం చేసే విధానం కూడా పూర్తిగా మారింది. అయితే ప్రజలకు దగ్గరయ్యే ఉద్దేశంతోనే ఆమె శైలిని మార్చినట్లు టాక్.జాగృతి అధ్యక్షురాలు కవిత ఆహార్యంలో వచ్చిన మార్పు గురించి రాజకీయవర్గాలతో పాటు సామాన్య జనంలోనూ ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. త్వరలోనే రాజకీయ పార్టీ పెట్టబోతున్న కవిత..అందుకు తగ్గట్టుగా తనను తాను మార్చుకుంటున్నారని అంటున్నారు. అందుకోసం గతంలో పాలిటిక్స్‌లో సక్సెస్ అయిన మహిళా నాయకుల నడవడిక, వాళ్ల ఆహర్యాన్ని అనుసరించి కవిత ఇలా తన లుక్‌ను మార్చేశారట. కవిత లుక్ తమిళనాడులో పురచ్చి తలైవిగా గుర్తింపు పొందిన దివంగత ముఖ్యమంత్రి జయలలితను తలపిస్తుందన్న టాక్ వినిపిస్తోంది.

అంతే కాకుండా సుష్మా స్వరాజ్, మమతా బెనర్జీ వంటి నేతలను గుర్తు చేస్తున్నారు. రాజకీయాలలో దృష్టిపరమైన గుర్తింపు ఎంత ముఖ్యమో జయలలిత నిరూపించారు. ఆమె ప్రత్యేకమైన వస్త్రధారణ, బాడీ లాంగ్వేజ్, ధైర్యంగా మాట్లాడే ధోరణి ఆమెను పొలిటికల్ ఐకాన్‌గా మార్చాయి. జాగృతి జనం బాట యాత్రలో కవిత కట్టుబొట్టు, పబ్లిక్ ఇంటరాక్షన్ స్టైల్‌ను గమనించినవారు. .ఆమె జయలలిత ఆహార్యాన్ని రీక్రియేట్ చేస్తున్నారని భావిస్తున్నారు. కొత్త స్టైల్‌తో జనం గుండెల్లో బలమైన నాయకురాలిగా నిలిచిపోవాలనే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహిళల్లో బలమైన సెంటిమెంట్‌ను క్రియేట్ చేయాలనే ఉద్దేశంతోనే కవిత కొత్త శైలిని ఎంచుకున్నారన్న టాక్ నడుస్తోంది.

# సర్వేలలో కనిపించని కమలం

హైదరాబాద్, నవంబర్ 3, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నిక గురించి విపరీతమైన చర్చ జరుగుతోంది. అటు అధికార కాంగ్రెస్ పార్టీ.. ఇటు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి ఎన్నికను అత్యంత సవాల్ గా తీసుకున్నాయి. ఈ స్థానంలో గెలిచేందుకు భారత రాష్ట్ర సమితి సర్వశక్తులూ ఒడ్డుతున్నది. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ కూడా ఇక్కడ గెలవాలని భావిస్తోంది. వాస్తవానికి ఇక్కడ భారతీయ జనతా పార్టీకి పెద్దగా ఆశలు లేవు. పోటీ ప్రధానంగా కాంగ్రెస్, గులాబీ పార్టీల మధ్య ఉంది. ఈ నేపథ్యంలో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికకు సంబంధించి కేకే సర్వే సంచలన నివేదికను బయట పెట్టింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచేది ఆ పార్టీనే అని స్పష్టం చేసింది.ఏరియా వారీగా తమ బృందాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం విస్తరించిన ప్రాంతాలలో సర్వే నిర్వహించారు కేకే సర్వే సంస్థ నిర్వాహకుడు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కంటే భారత రాష్ట్ర సమితికి 12 నుంచి 13 శాత మెజారిటీ వస్తుందని పేర్కొన్నారు. శ్రీనగర్, ఎర్రగడ్డ, షేక్ పేట, బోరబండ ప్రాంతాలలో గులాబీ పార్టీకి లీడ్ కనిపిస్తోందని కేకే సర్వే వెల్లడించింది. వెంగళరావు నగర్, రహమత్ నగర్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని వివరించింది..ఈ సర్వే నేపథ్యంలో గులాబీ పార్టీ సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం చేసుకుంటున్నది. తమ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలిచినట్టు పేర్కొంటున్నది. అంతేకాదు ఎన్నిక ద్వారా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని స్పష్టం చేస్తున్నది. కేటీఆర్ ఇటీవల కాలంలో పదే పదే కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్న నేపథ్యంలో.. కేకే సర్వేను ప్రధానంగా ప్రస్తావిస్తూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో వచ్చిన ఫలితమే 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో వస్తుందని చెబుతున్నారు.కేకే సర్వే 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వెల్లడించిన నివేదిక నిజమైంది. అయితే ఇదే సర్వే సంస్థ మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్ రాష్ట్రాలలో ఓ నివేదికను వెల్లడించింది. అయితే అది వాస్తవరూపం దాల్చలేదు. మరోవైపు కేకే సర్వే పై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేకే సర్వే నిర్వాహకుడు గతంలో హరీష్ రావు దగ్గర ఉండేవాడని.. ఇటీవల కాలంలో హరీష్ రావు మీడియా అధినేతని కలిసినప్పుడు కేకే సర్వే నిర్వాహకుడు అక్కడే ఉన్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్తున్నారు. దానికి సంబంధించిన ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలను సర్వే సంస్థల నివేదికలు ప్రభావితం చేయలేవని.. అంతిమంగా ప్రజల చేతిలోనే జూబ్లీహిల్స్ ఫలితం ఉందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు.

# రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో భక్తులకు భద్రత కరువైంఆఖీ

## ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నేతలు

నంద్యాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో భక్తులకు భద్రత కరువైందని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నేతలు పేర్కొన్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కి సలాటలో 10 మంది భక్తులు మృత్యువాతపడటం అనేక మంది గాయాలపాలవటంలో చంద్రబాబు ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదని వైసీపీ నేతలు ఆరోపించారు. నేడు నంద్యాల పట్టణం గాంధీ చౌక్ వద్ద వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, ఇతర నాయకుల ఆధ్వర్యంలో కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాటలో మృతి చెందిన భక్తుల ఆత్మలకు శాంతి చేకూరాలని కొవొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.

# జాలింషా మృతికి కారణమైన డిఎఫ్ఓ, ఎఫ్ డి ఓ లను డిస్మిస్ చేయాలి.

## వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## 50 లక్షల నష్టపోయి ఆహారం చెల్లించాలి.

## కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సెక్షన్ అధికారి జాలింషా మృతికి కారకులైన డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఎఫ్ డి ఓ సందీప్ రెడ్డి లను డిస్మిస్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మహాదేవపూర్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ...డీఎఫ్ఓ ఎఫ్ డి ఓ గత వారం రోజులుగా సెక్షన్ అధికారి పై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి చేసి మృతికి కారణమయ్యారని వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో 22 చెట్లను నరికి వేయగా డీఎఫ్ఓ

నవీన్ రెడ్డి సెక్షన్ అధికారి అయిన జాలీనీషా పై 80 వేలు ఫైన్ వేశారని, నిన్ను సస్పెండ్ చేస్తానని బెదిరించాడని, మరోవైపు ఎఫ్ డీ ఓ సందీప్ రెడ్డి టీం బెదిరించి నిన్ను సస్పెండ్ చేస్తామని వేధించారని ఈ ఇద్దరి అధికారుల మధ్య ఒత్తిడి తట్టుకోలేక గోనీడు ఆదివాసి ఉద్యోగి అయిన జాలీనీషా మానసిక హత్యకు కారణమైన అయ్యారని ఆరోపించారు.మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవి శాఖలో గిరిజన ఉద్యోగులు అంటే ఈ ఇద్దరు అధికారులకు గిట్టదని మీనాజీపేట్, దూదేకులపల్లె, అడివిశాఖ చెందిన గిరిజన సెక్షన్ అధికాతులను మరియు బీట్ అధికారులకను సస్పెండ్ చేశార ని పేర్కొన్నారు. భూపాల్ పల్లి జిల్లాలో డీఎఫ్ఓ చేసే ఆగడాలను తట్టుకోలేక అటవీ శాఖ అధికారులు భయాందోళనకు గురవుతున్నారని, ఈ ఇద్దరు అధికారులపై సమగ్ర విచారణ జరిపించి విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం పుష్కరాల సమయంలో అభివృద్ధికి 30 లక్షలు కేటాయించగా డిఎఫ్ఓ సుమారు ఐదు లక్షల పని చేయించి 25 లక్షలు స్వాహా చేశాడని అదేవిధంగా టైగర్ స్కీం క్రింద జిల్లాకు 20 లక్షల నిధులు కేటాయించగా ఐదుగురు వాచర్లను నియమించాలి కానీ ఎటువంటి నియామకాలు జరపకుండానే ఆ నిధులను స్వాహా చేశరని పేర్కొన్నారు. జిల్లాలో అటవీ శాఖ కు చెందిన 9 రేంజ్ కార్యాలయాలు ఉన్నాయని ఎండాకాలంలో ఫైర్ స్కీం కింద ఒక్క రేంజ్ కు నాలుగు లక్షలు ప్రభుత్వం కేటాయించగా ఒక రేంజ్ లో ఒక జీపు ఐదుగురు వాచర్లను నియమించవలసి ఉండగా అట్టి నియామకాలు లేకుండానే తొమ్మిది రేంజ్ కార్యాలయాల్లో డిఎఫ్ఓ ఆధ్వర్యంలో నిధులు స్వాహా అయ్యాయని పేర్కొన్నారు. కాటారంలో ఫారెస్ట్ చెక్ పోస్ట్ గత సంవత్సరము ఒక లారీకి ?50 ఉండగా ఈ డిఎఫ్ఓ వచ్చిన తర్వాత 200 రూపాయలు చేశాడని ఈ డబ్బులకు ఎటువంటి లెక్క పత్రం లేదని, డిఎఫ్ఓ అవినీతి, నిధుల గోల్మాల్ పై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు లింగమల్ల సడవల్లి రావు, మండల అధ్యక్షులు రామగిరి రాజు, రేవెల్లి లక్ష్మణ్, పంగా సురేందర్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ, షాపింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ మరియు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి భూమిపూజ మరియు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకర్ల తో మాట్లాడుతూ... ప్రజలు, అధికారులు అందరి సహకారంతోనే భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. అదేవిధంగా, గాంధీనగర్ నుండి - జంగాలపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు రూ.20 కోట్ల నిధులు, హనుమాన్ కట్ట నుండి కొత్తపల్లి వరకు రూ.18 కోట్ల నిధులతో సీడీఎఫ్ నిధులతో పాటు కేంద్ర నిధులతో మండల కేంద్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కోటగుళ్ళు, రెడ్డిగుళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే కాటేజిలతో పాటు బోటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్టేషన్ ఆవరణలో రెండు ఎకరాల స్థలం ఉందని అందులో పోలీసుల కొత్త క్వార్టర్స్ నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, గణపురం సర్కిల్ సీఐ కరుణాకర్ రావు, గణపురం ఎస్సై అశోక్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# సైడు కాలువలోకి దూసుకెళ్లిన బ్రాండిక్స్ బస్సు తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

అనకాపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. ఎస్.రాయవరం గ్రామం వద్ద సైడు కాలువలోకి బ్రాండిక్స్ బస్సు దూసుకెళ్లింది. యస్ రాయవరం నుండి పి. ధర్మవరం వెళ్తూ అదుపుతప్పి సైడు కాలువలోకి దూసుకెళ్లింది. సోమవారం తెల్లవారుజామున ఘటన జరిగింది. బస్సులో ప్రతిరోజూ వుండే మహిళా కార్మికులు లేకపోవడంతో ఘోర ప్రమాదం తప్పింది. డ్రైవర్ ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

# ముళ్ల పొదల్లోకి దూసుకుపోయిన ట్రావెల్స్ బస్?.

ఒంగోలు ప్రకాశం జిల్లా మార్కాపురం నుండి బెంగళూరు వెళ్లే క్రమంలో రాయల్ ఓవజ్ ట్రావెల్స్ (ఆర్.వి.టి) ప్రైవేట్ బస్సు ముళ్ళకంపలోకి దూసుకెళ్లింది. వేములకోట నుండి కుంట వెళ్లే రహదారిలో ఘటన జరిగింది. అదృష్టవశాత్తు, బస్సులో ఉన్న ఎనిమిది మంది ప్రయాణికులకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బైయర్స్ మార్కెట్ విజయవాడ రియల్ ఎస్టేట్

విజయవాడ, నవంబర్ 3, కృష్ణా నది ఒడ్డున ప్రశాంతంగా ఉండే విజయవాడ, ఆంధ్రప్రదేశ్ వాణిజ్యరాజధాని. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ సెక్టార్ 2025లో విశాఖపట్నం, గుంటూరు తర్వాత మూడో స్థానంలో నిలుస్తోంది విజయవాడ. రెంటల్ మార్కెట్‌లో హై డిమాండ్ చూపిస్తోంది. ఇళ్లు,స్థలాల ధరలు హైదరాబాద్‌తో పోలిస్తే 30-40% తక్కువ ఉంటాయి. కానీ రెంటల్స్ ఇతర నగరాలతో సమానం.పెనమలూరు వైపు 3 సంవత్సరాల్లో 65శాతం పెరుగుదల కనిపించింది. నివాసాలకు ఈ ప్రాంతం చాలా ఉత్తమంగా ఉంటుంది. కంకిపాడులో 30.8 శాతం పెరుగుదల కనిపించింది. ఇది కమర్షియల్ పెట్టుబడులకు అనుకూలం. బెంజ్ సర్కిల్, గన్నవరం, మంగళగిరి ప్రైమ్ లొకేషన్లుగా మారాయి. అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ ప్రాపర్టీలకు కేంద్రంగా ఉన్నాయి. ఉండవల్లి, తాడేపల్లిలో విల్లాలకు డిమాండ్ పెరిగింది.ప్రస్తుతం అపార్టుమెంట్లలో ఎస్‌ఎఫ్టీకి రూ. 4,000 నుంచి రూ. 6,000 వరకూ అమ్ముతున్నారు. ప్రదేశాన్ని బట్టి. పెరుగుతోంది. గన్నరవం వైపు అయితే ఏడు వేల వరకూ చెబుతున్నారు. విల్లాల్లో రూ.ఎనిమిది వేల వరకూ ఎస్ఎఫ్‌టీ పలుకుతున్నాయి. ఏడాది పదిహేను శాతం వరకూ ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కంకిపాడులో కమర్షియల్ కాబట్టి ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఎస్ఎఫ్టీ ఏడు వేల వరకూ చెబుతున్నారు.2025లో విజయవాడ రియల్ ఎస్టేట్ 'బైయర్స్ మార్కెట్'గా మారి, హై ఖీఎ (10-15%) అందిస్తోంది. అమరావతి బ్యాకప్‌తో ఇది దక్షిణ భారతదేశంలో టాప్ డెస్టినేషన్ అవుతుందని అంచనా.

# అంత కాన్ఫిడెన్స్ ఎందుకో

విజయవాడ, నవంబర్ 3, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా కాన్ఫిడెన్స్ తో ఉన్నారు. కూటమితో మరికొన్నేళ్ల పాటు తమకు తిరుగులేని విజయం దక్కుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే చంద్రబాబు పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో టీడీపీ ఇక ఎప్పుడూ ప్రతిపక్షంలో ఉండదని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు రావడం సహజం. ఆ మాత్రం కాన్ఫిడెన్స్ ఉండటంలో తప్పులేదు. అలాగని అతి విశ్వాసానికి పోతే గెలిపించేది ప్రజలు అని గుర్తుంచుకోవాలన్నది అందరూ గమనించుకోవాలి. గత ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా వైసీపీ ముప్ఫయి ఏళ్ల పాటు అధికారంలో కానసాగుతుందని చెప్పారు. మొన్నటి ఎన్నికలలో ఏమైంది దేశంలో ఎక్కడ చూసినా... కేవలం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలే కాదు.. పొరుగున ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా అదే ధీమాతో ఉన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తనను ప్రజలు శాశ్వతంగా తననే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని భావించారు. పదేళ్ల తర్వాత ఫాం హౌస్ కు పరిమితం చేశారు. ఇక ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఐదు సార్లు ముఖ్యమంత్రిగా గెలిచినా సరే.. చివరకు మొన్నటి ఎన్నికల్లో ఆయనను ఇంటికి పంపారు. ఇలాంటి ఉదాహరణలు దేశంలో ఎన్నో ఉన్నాయి. ప్రతిపక్షంలో ఉండదని చంద్రబాబు అనడం నేతల్లోనూ, క్యాడర్ లోనూ ఆయన ఉత్సాహంతో పాటు జోష్ పెంచేందుకే అయినా ఎవరూ రాజకీయాల్లో అధికారంలో ఉండటం శాశ్వతంగా ఉండదని దేశంలోనే అనేక రాష్ట్రాల్లో చూసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుతం ఏర్పడిన తర్వాత అంతా బాగుందని అనుకుంటే పరవాలేదు కానీ.. పూర్తిగా తమకు అనుకూలంగా ఉందని భావించడం మాత్రం చంద్రబాబు అతి విశ్వాసానికి నిదర్శనమనే చెప్పాలి. కూటమి అనేది కలిసి ఉండొచ్చు. ఉండకపోవచ్చు. అలాగే కూటమిలో ఉన్న పార్టీలపై జనాలకు మొహం మొత్తే అవకాశం కూడా ఉంది. చంద్రబాబు యాభై ఏళ్ల రాజకీయ అనుభవంతో ఆయన ఇక ప్రతిపక్షంలో ఉండదని చెప్పడాన్ని మాత్రం పార్టీ నేతలే నవ్వుకుంటున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతమని భావిస్తే అదే ఓటమికి ప్రధాన కారణమవుతుందని కూడా అనేక విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆల్ ఈజ్ వెల్ అనుకున్న వారంతా రాజకీయాల్లో కనుమరుగైన విషయాన్ని కూడా ఈ సందర్భంగా కొందరు గుర్తు చేస్తున్నారు.

# ఫీల్డ్ విజిట్లు... సమీక్షలు

ఏలూరు, నవంబర్ 3,ప్రతిపక్షంలో ఉంటేనే విమర్శిస్తారు. ఫీల్డ్ విజిట్‌లు అంటూ హడావుడి చేస్తారు. అధికారంలోకి వచ్చేసరికి ఇవేమి ఉండవా? జనం బాధలు పవన్‌కు పట్టవా? అంటూ వైసీపీ పలుసార్లు పవన్‌ను అటాక్ చేసి తీరు ఇది. కానీ మొంథా తుపాన్ సందర్భంగా సేనాని ఫీల్డ్ విజిట్లు చేశారు. రైతులను పరామర్శించారు. అలాగే ఆలయాల సందర్శన చేసి వార్తల్లో నిలిచారు. పవన్ కల్యాణ్..ఏపీ డిప్యూటీ సీఎం. అంటే సీఎం తర్వాత అంతటి పోస్ట్‌గా చెబుతుంటారు. పైగా కూటమిలో కీరోల్. అందుకు తగ్గట్లుగానే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ప్రయారిటీ ఇస్తున్నారు. పవన్ కూడా తన శాఖల వ్యవహారాలను చూసుకుంటూనే..పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారు. మొంథా తుఫాన్ విపత్తు సమయంలో ఫీల్డ్ విజిట్లు చేసి జనం దృష్టిని ఆకర్షించారు.ఓవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు పవన్ గ్రౌండ్ లెవల్‌లో పర్యటించి జరిగిన నష్టంపై ఆరా తీశారు. అయితే పవన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జనం సమస్యలు అంటూ గళమెత్తి..అపోజిషన్‌లోకి వచ్చేసరికి మౌనంగా ఉండిపోతున్నారని పలుసార్లు వైసీపీ విమర్శిస్తూ ఉంటోంది. అయితే తనదెప్పుడూ జనం బాటే అని ప్రూవ్ చేస్తున్నారు పవన్. కూటమి ప్రభుత్వంలోని లోటుపాట్లపై కూడా అప్పుడప్పుడు తన వాయిస్ వినిపిస్తున్నారు.పవన్ వెండి తెరమీద పవర్ స్టార్. తమ అభిమాన నటుడిని నేరుగా చూడాలని..ఆయన మాట వినాలని కోరుకునే ఫ్యాన్స్ కోకొల్లలు. ఈ క్రమంలోనే పవన్ క్షేత్రస్థాయి పర్యటనలు పెట్టుకోవడానికి ఇష్టపడరు. ఫీల్డ్‌కు వెళ్తే జనం గుమిగూడటం..అధికారుల హడావుడి..అంతా సినిమా స్టార్ వచ్చినట్లుగానే హంగామా ఉంటుందని గతంలో పలు గ్రౌండ్ లెవల్ విజిట్లను క్యాన్సిల్ చేసుకున్నారు.తాను జిల్లాల పర్యటనకు వెళ్తే..సెల్ఫీలు, ఫ్యాన్స్ స్లోగన్స్‌తో ఇష్యూ సైడ్ ట్రాక్ పడుతుందని..అధికారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీసేవారు. దీంతో అటు వైసీపీకి టార్గెట్ అయిపోయారు పవన్. జనసేనాని అని చెప్పుకునే పవన్‌కు కూటమి ప్రభుత్వంలో సమస్యలు కనిపించడం లేదా అంటూ ఫ్యాన్ పార్టీ లీడర్లు విమర్శలు చేస్తున్నారు. దీంతో అటు ఫ్యాన్స్ హంగామాకు..ఇటు వైసీపీ విమర్శలకు చెక్ పెడుతూ..గ్రౌండ్ లెవల్‌లో పర్యటించారు పవన్.రాజకీయ తెరపై జనసేనానిగా పవన్ పవర్ ఫుల్ లీడర్. ఉప ముఖ్యమంత్రిగా అధికార బాధ్యతలు మోస్తూనే ఆయన జనాలతో మమేకం అవుతున్నారు. ఇలా ఆయన సినీ జీవితం ప్రజా జీవితం రెండింటినీ జాగ్రత్తగా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తుంటారు. మొంథా తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు పర్యటన పెట్టుకున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తనను కలిసిన ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకున్న పవన్..రైతులతో నేరుగా మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పొలంలోకి దిగి పంట దెబ్బతిన్న పరిస్థితులను గమనించారు. ఈ పర్యటన మొత్తం రైతుల సాధక బాధలు వినడంతోనే సాగింది.డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయి పర్యటనలో ఎక్కువ సేపు గడపటం, నీళ్లు, బురదను లెక్క చేయకుండా పొలాల్లో తిరగడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. పవన్ పర్యటన అంటే లేనిపోని హడావుడి ఉంటుందని విమర్శిస్తూ ఉంటుంది వైసీపీ. ఇప్పుడు పవన్ ఫీల్డ్ విజిట్‌పై కూడా ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సేనాని పర్యటనలో ఎక్కడా హంగామా కనిపించలేదని అంటున్నారు.

తమ సమస్యలను తెలుసుకోడానికి పవన్ చూపిన చొరవ రైతులను ఆకట్టుకుందని అంటున్నారు. ఇక తిరుగు ప్రయాణంలో ఆధ్యాత్మిక పర్యటన..ఆ తర్వాత రోడ్డు పక్కన కూరగాయలు, కొబ్బరి బొండాల వ్యాపారం చేసుకునే వ్యాపారులను పవన్ పలకరించారు.ఎంత సినీ స్టార్ అయినా..పూర్తిగా పొలిటికల్ లీడర్‌గా..బాధ్యతాయుతమైన డిప్యూటీ సీఎం పోస్ట్‌లో పవన్ చూపించిన చొరవ..రైతులను ఎంతగానో ఆకట్టుకుందట. పవన్ గ్రౌండ్ లెవల్ టూర్‌పై జనసేన క్యాడర్ కూడా హ్యాపీగా ఉందట. వైసీపీ విమర్శలకు చెక్ పెట్టేలా తమ అధినేత రైతులను పరామర్శించడం..ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడంపై హ్యాపీగా ఫీల్ అవుతున్నారట. మొత్తం మీద పవన్ ఫీల్డ్ విజిట్లు..వైసీపీ విమర్శలకు చెక్ పెట్టినట్లు అయిందన్న టాక్ అయితే వినిపిస్తోంది.

# 95 ఏళ్ళ వయసు..

## ఏళ్లుగా దివ్యాంగులకు అన్నదానం, ఆర్థిక సాయం..

శ్రీకాకుళం, నవంబర్ 3, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలోని కాశిబుగ్గ లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో పదిమంది దాకా దుర్మరణం చెందారు. ఇందులో చిన్న పిల్లలు కూడా ఉన్నారు.. ఇక ఈ ప్రమాదం నేపథ్యంలో రకరకాల విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎక్కడో మారుమూల కాశీబుగ్గ ప్రాంతంలో ఈ తరహా సంఘటన జరగడానికి కారణం ఏంటి? పూర్తిగా ప్రైవేటు వ్యక్తి నిర్మించిన ఈ ఆలయానికి ఈ స్థాయిలో జనం ఎందుకు వచ్చారు? అనే ప్రశ్నలు ఇప్పుడు వ్యక్తమవుతున్నాయి.కార్తీక మాసం కావడంతో వెంకటేశ్వర స్వామి గుడికి భక్తులు భారీగా వచ్చారు. వాస్తవానికి ఈ ఆలయం 2023 లో నిర్మాణం పూర్తయింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన 90 సంవత్సరాల హరి ముకుంద పండ ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈయనకు 50 ఎకరాల భూమి ఉంది. పది ఎకరాల్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. హరి ముకుంద్ రాజ వంశానికి చెందినవాడు. ఈయన ఒకసారి తిరుమల తిరుపతి వెళ్లారు.. స్వామివారిని దర్శనం చేసుకునే క్రమంలో ఈయనకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఆ తర్వాత అతనే పది కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించాడు. 2023లో ఈ ఆలయం అందుబాటులోకి వచ్చింది. సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్స్ ఈ గుడి గురించి రకరకాల వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో వదిలారు. దీంతో ఈ గుడి గురించి చాలామంది తెలుసుకొని.. ఈ ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని వచ్చారు. పైగా కార్తీక మాసం కావడంతో భక్తులు అధికంగా వచ్చారు. ఇదే సమయంలో ఆలయంలో నిర్మించిన రెయిలింగ్ కూలిపోయింది. దీంతో భక్తులు ఒకరి మీద ఒకరు పడి తొక్కిసలాట చోటు చేసుకుంది..ఈ ప్రమాదంలో 10 మంది దుర్మరణం చెందారు.కాశీ బుగ్గ ఆలయ ధర్మ కర్త పేరు హరి ముకుంద్ పండ వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడు. ప్రతి సోమవారం అంధులు, దివ్యాంగులకు అన్నదానం చేస్తారు. ఒక్కొక్కరికి ?300 చొప్పున ఆర్థిక సాయం చేస్తారు. కొందరికి అయితే చేయడానికి ఒకసారి ఐదు నుంచి పదివేల వరకు చెక్కులు ఇస్తారు. హరి ముకుంద తల్లికి దాదాపు 50 ఎకరాల వరకు భూమి ఉంది. ఇందులో కొబ్బరి, మామిడి, జీడి మామిడి తోటలు ఉన్నాయి. వాటి ద్వారా వచ్చే ఆదాయంతో దాతృత్వ కార్యక్రమాలు చేపడుతున్నట్టు హరి ముకుంద పలు ఇంటర్వ్యూలలో వెల్లడించారు. ఈ ఘటనపై ఆయనగ్ర్భాంతి వ్యక్తం చేశారు .. ఈ స్థాయిలో భక్తులు వస్తారని ఊహించలేదన్నారు.

# 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు ఎంపీ, ఎమ్మెల్యే

విజయవాడ, నవంబర్ 3, టీడీపీలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మధ్య వివాదం చెలరేగింది బహిరంగంగానే ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు, విమర్శలు చేసుకున్నారు. సై అంటే సై అంటూ కయ్యానికి కాలు దువ్వారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంపీ చిన్ని డబ్బులు తీసుకున్నారంటూ ఎమ్మెల్యే కొలికపూడి చేసిన తీవ్ర ఆరోపణలు కలకలం రేపాయి.వీరిద్దరి తీరు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో వీరి వివాదం పార్టీ క్రమశిక్షణ కమిటీ ముందుకు చేరింది. వారిద్దరికి క్రమశిక్షణ కమిటీ నుంచి పిలుపొచ్చింది. ఈ నెల 4న క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ కేశినేని చిన్నిలకు ఆదేశాలు అందాయి. 4వ తేదీన ఉదయం 11 గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకావాలని ఎమ్మెల్యే కొలికపూడికి, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు క్రమశిక్షణ కమిటీ ముందుకు రావాలని ఎంపీ కేశినేని చిన్నికి సమాచారం పంపింది టీడీపీ కేంద్ర కార్యాలయం. అంతేకాదు.. అనుచరులతో కాకుండా సింగిల్ గానే రావాలని సమాచారం పంపింది.గత ఎన్నికల్లో తనకు టికెట్ కేటాయించేందుకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని రూ.5కోట్లు తీసుకున్నారని ఎమ్మెల్యే కొలికపూడి సంచలన ఆరోపణలు చేశారు. వాటి బ్యాంకు స్టేట్‌మెంట్లు ఇవే అంటూ తన వాట్సప్ స్టేటస్‌లో పెట్టడం తీవ్ర కలకలం రేపింది. అంతేకాదు మరికొన్ని వివాదాస్పద పోస్టులు సైతం తన స్టేటస్‌లో పెట్టారాయన.తన మీద కొలికపూడి చేసిన ఆరోపణలపై అంతే ఘాటుగా స్పందించారు ఎంపీ చిన్ని. తాను వైసీపీ నేతలతో అంటకాగే నాయకుడిని కానన్నారు. నిఖార్సైన టీడీపీ నాయకుడినని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లను విమర్శించే వాళ్లను తాను శత్రువుల్లానే చూస్తానన్నారు. 12 నెలల వరకు నన్ను దేవుడు అన్నాడు, ఇప్పుడు దెయ్యం అని ఎందుకంటున్నాడో కొలికపూడినే సమాధానం చెప్పాలన్నారు.కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మదన పడుతోంది. పార్టీలో కీలక నేతలు, పైగా పదవుల్లో ఉన్న వారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేసుకోవడం.. వీధికెక్కడంపై సీరియస్‌గా ఉంది హైకమాండ్. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా గీత దాటితే అసలు సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. కొన్నాళ్లుగా నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్ల గొడవలు పార్టీకి హెడెక్‌గా మారాయి. టీడీపీలో క్రమశిక్షణ కట్టు తప్పుతోందన్న ప్రచారంపై అధినాయకత్వం మధన పడుతోంది. పార్టీలో కీలక నేతలు పదవుల్లో ఉన్నవారు ఒకరి మీద మరొకరు తీవ్ర విమర్శలు చేసుకోవడంపై సీరియస్‌గా ఉంది హైకమాండ్. లేటెస్ట్‌గా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిల మధ్య వివాదంపై పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు చంద్రబాబు.ఇక మీదట ఎవరైనా కట్టు తప్పితే అసలు సహించేది లేదని హెచ్చరించారు. పార్టీనే సుప్రీం అని..ఎవరూ కూడా పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు. తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు..అప్పటికి మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని బాబు సీరియస్ వార్నింగే ఇచ్చేశారు. అయితే ఇప్పటికే అటు కొలికపూడి..ఇటు కేశినేని చిన్ని సైలెంట్ అయిపోయారు. టీడీపీ అధిష్టానం కోరుకున్నది కూడా ఇదే. ఇంటర్నల్‌గా ఎన్ని సమస్యలు ఉన్నా రచ్చకెక్కొద్దనే చెప్పుకుంటూ వస్తోంది పార్టీ హైకమాండ్. ఒకరి కామెంట్స్‌కు మరొకరు రియాక్ట్ అవడం అంతా అయిపోయింది. ఆ తర్వాత పార్టీ పెద్దలు సీరియస్‌గా ఉన్నారన్న వార్తలతో ఆ ఇద్దరు నేతల కామ్ అయిపోయారు.అయినా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి విజయవాడ ఎంపీ వివాదాన్ని పార్టీ క్రమశిక్షణా కమిటీకి బాబు అప్పగించారు. వారిద్దరితో కమిటీ మాట్లాడాలని అధినాయకత్వం ఆలోచనలు వారికి చెప్పాలని సూచించారు. ఇద్దరి అభిప్రాయలను తనకు ఒక లేఖ రూపంలో ఇవ్వాలన్న బాబు..లండన్ టూర్ నుంచి వచ్చిన తర్వాత ఆ ఇద్దరిని పిలిచి మాట్లాడుతానని చెప్పారట. వాళ్లిద్దరి పిలిచి మాట్లాడటం కంటే ముందే..ఇండైరెక్ట్ వార్నింగ్స్‌తోనే లైన్‌లోనే పెట్టే ప్రయత్నం చేస్తున్నారట చంద్రబాబు.అయినా తీరు మారకపోతే పిలిచి మాట్లాడి..స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వాలని భావిస్తున్నారట. అందుకే తిరువూరు పంచాయితీని స్మూత్‌గా డీల్ చేస్తున్నారని అంటున్నారు.

ఉన్నఫళంగా ఏ నేత మీద ఎలాంటి యాక్షన్ తీసుకోకుండా ..చెప్పాల్సింది చెప్పి..తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. సేమ్‌టైమ్ పార్టీలో వరుస పరిణామాలు, నేతల టంగ్ స్లిప్‌పై కూడా అలర్ట్ అయిన చంద్రబాబు..ఇక నుంచి వారంలో ఒక రోజు పార్టీ కోసం కేటాయించేందుకు రెడీ అవుతున్నారట.ఇదే విషయాన్ని లీడర్లకు చెప్పినట్లు తెలుస్తోంది. వీక్లీ వన్స్ డే మొత్తం పార్టీ కోసమే సమయం ఇస్తామని పార్టీని మరింత పటిష్టం చేయడానికి కోఆర్డినేట్ ఇంపార్టెంట్ అని చెప్పినట్లు తెలుస్తోంది. తాను ప్రతీ వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉంటానని చెప్పారట బాబు. లోకేశ్ కూడా పార్టీ కోసం వారంలో ఒక రోజు టైమ్ ఇస్తారని కూడా చంద్రబాబు అన్నట్లు చెబుతున్నారుపార్టీనే సుప్రీం అని.. ఎవరూ పార్టీ కంటే అతీతులు కారని స్పష్టం చేశారు.

తాను చేయాల్సిన ప్రయత్నం చేస్తానన్న బాబు.. అప్పటికీ మార్పు లేకపోతే గట్టి చర్యలకు సిద్ధమని సీరియస్ వార్నింగే ఇచ్చేశారు.

# పోయిన చుట్టే వెతుక్కొనే పనిలో వైసీపీ

కడప, నవంబర్ 3, సొంత జిల్లాలో పట్టు కోల్పోయిన సీట్లపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు వైసీపీ అధినేత జగన్. కడప జిల్లాలో ఓడిన సీట్లలో మార్పులు స్టార్ట్ చేశారు. రాబోయే ఎన్నికలకు ఇప్పటినుంచే రంగం సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా మైదుకూరులో జగన్ కొత్త తరహా వ్యూహం రచిస్తున్నారట. ఆ స్థానంలో తిరిగి గెలిచేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్న అధినేత గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. అయితే మైదుకూరు నియోజకవర్గం కడప జిల్లా రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్.మైదుకూరు మొదటి నుంచి కాంగ్రెస్, ఆ తర్వాత వైసీపీకి బాగా పట్టున్న ప్రాంతం. ఇక్కడ మొన్నటి ఎన్నికల్లో మినహా..గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారంతా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే. కానీ 2024 ఎన్నికల్లో మాత్రం మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డికి కాకుండా బీసీలో యాదవ సామాజిక వర్గానికి చెందిన పుట్టా సుధాకర్ యాదవ్‌కు పట్టం కట్టారు మైదుకూరు ప్రజలు.మైదుకూరు నుంచి సుధాకర్ యాదవ్ మొదటి సారి ఎమ్మెల్యేగా గెలవడంతో అదే స్థాయి వ్యక్తిని..అదే సామాజిక వర్గం నేతను పోటీలోకి దింపాలన్న ఆలోచనలో జగన్ ఉన్నట్టు తెలుస్తోంది. కడప పార్లమెంట్‌లో ఏడు స్థానాల్లో వైసీపీ నుంచి ఒక్క స్థానంలో కూడా బీసీని నిలబెట్టలేదు. కడప మైనార్టీలకు అడ్డా కావడంతో అక్కడ మైనార్టీలకు ప్రయారిటీ ఇస్తూ వస్తున్నారు జగన్.ఇక మిగిలిన అన్ని స్థానాల్లోనూ రెడ్డి సామాజిక వర్గానికే టికెట్లు కేటాయించారు. మైదుకూరు నుంచి కూటమి తరుపున బీసీ ఎమ్మెల్యే గెలవడంతో ఆ స్థానంలో వైసీపీ నుంచి బీసీకే అవకాశం ఇచ్చే ఆలోచన చేస్తున్నారట జగన్. దీంతో జిల్లాలో బీసీలకు అవకాశం కల్పించినట్లు అవడంతో పాటు..మైదుకూరులో టీడీపీని దెబ్బకొట్టొచ్చనే ప్లాన్‌లో ఉన్నారట వైసీపీ అధినేత.మైదుకూరు నుంచి బీసీని బరిలోకి దింపే క్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రమేష్ యాదవ్ సొంత గ్రామం కూడా మైదుకూరు పరిధిలోనే ఉండటం..గత ప్రభుత్వ హయాంలో జిల్లా ప్రజలకు సుపరిచితుడు కావడం ఆయనకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారట. జగన్‌కు అత్యంత సన్నిహితుడు కావడంతో పాటు జగన్ కోటరీలో కీలక నాయకుడిగా రమేష్ యాదవ్‌కు పేరుంది. ఈ క్రమంలోనే మైదుకూరుపై రమేష్ యాదవ్ కాన్సన్‌ట్రేషన్ పెరిగిందని అంటున్నారు.ఇప్పటినుంచే గ్రౌండ్ ప్రిపరేషన్ స్టార్ట్ చేశారని సొంత పార్టీ నేతల్లో టాక్ నడుస్తోంది. మరోవైపు ప్రొద్దుటూరు రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డితో రమేష్ యాదవ్‌కు పొసగడం లేదట. ఇప్పటికే పలుమార్లు జగన్ ప్రభుత్వ హయాంలో ఇద్దరి నేతల పంచాయితీ హైకమాండ్ దృష్టికి చేరింది. రాచమల్లు, రమేష్ యాదవ్ మధ్య ఆ గ్యాప్ ఇంకా సెట్ కానట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో మైదుకూరుపై దృష్టి పెట్టిన జగన్..పుట్టా సుధాకర్ యాదవ్‌కు పోటీగా రమేష్ యాదవ్‌ను బరిలోకి దింపితే సరైన పోటీ ఉంటుందని భావిస్తున్నారట. ఇలా ప్రొద్దుటూరులో అంతర్గత పోరుకు చెక్ పెట్టడంతో పాటు మైదుకూరులో బీసీ వర్సెస్ బీసీగా రాజకీయం చేయొచ్చన్నది జగన్ ప్లాన్ అంటున్నారు. రమేష్ యాదవ్‌కు కడప ఎంపీ అవినాష్ ఆశీసులు కూడా ఉండడంతో ఈ టర్మ్ మైదుకూరు టికెట్ ఆయనకే దక్కబోతోందన్న ప్రచారం ఊపందుకుంది. మైదుకూరు బరిలో రమేష్ యాదవ్‌ను దింపితే రఘురామిరెడ్డిని ఎలా సంతృప్తి పరుస్తారనేది వేచి చూడాలి.

# ఏపీలో క్రికెట్ ఫీవర్

విశాఖపట్టణం, నవంబర్ 3, క్రికెట్ నుంచి వాలిబాల్ దాకా అన్ని క్రీడల్లో ఏపీ నుంచి క్రీడాకారులు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీ రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచ వేదికల ముందు రెపరెపలాడిస్తున్నారు. అయితే ఇంతటి ఖ్యాతి ఉన్నప్పటికీ ఏపీ రాష్ట్రానికి ఒక క్రీడా పాలసీ అనేది లేకుండా పోయింది. ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర అనే ప్రోగ్రాంలో ఎంతటి అక్రమాలు చోటు చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఏపీలో అద్భుతమైన ప్లేయర్లున్న నేపథ్యంలో.. వారికి మెరుగైన అవకాశాలు కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. ముఖ్యంగా వర్ధమాన మహిళా ప్లేయర్లను వెలుగులోకి తీసుకురావడానికి అనేక రకాల ప్రయత్నాలు మొదలుపెట్టిందిఇటీవల కాలంలో ఏపీ స్పోర్ట్స్ పాలసీ ఎలా ఉండాలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఇందులో భాగంగా మిథాలీ రాజ్ వంటి అగ్రశ్రేణి క్రికెటర్ తో భేటీ అయ్యారు . వారి మదిలో ఉన్న అంశాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఆడవాళ్లకు ఎలాంటి అవకాశాలు కల్పించాలో వారి దగ్గర నుంచి తెలుసుకున్నారు. దాని ఆధారంగానే క్రీడ పాలసీ రూపొందిస్తామని నారా లోకేష్ వెల్లడించారు. దీనిని బట్టి నారా లోకేష్ ఏపీలో క్రీడాకారుల భవిష్యత్తు కోసం ఎంతలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు ఇటీవల వన్డే వరల్డ్ కప్ లో భాగంగా ఆస్ట్రేలియా, భారత మహిళా జట్లు విశాఖపట్నం వేదికగా పోటీపడ్డాయి. ఆ మ్యాచ్ ను వీక్షించిన నారా లోకేష్.. మైదానాలలో కల్పించాల్సిన సదుపాయాల గురించి దిగ్గజ క్రీడాకారులతో కలిసి చర్చించారు. వాస్తవానికి ఏపీ చరిత్రలో ఒక మంత్రి ఇలా క్రికెట్ మ్యాచ్ చూడడం ఒక విశేషం అయితే.. ప్లేయర్లతో నేరుగా మాట్లాడడం మరొక విశేషం.అయితే క్రీడా పాలసీ రూపొందించే విషయంలో ఏపీ ప్రభుత్వం అక్కడితోనే ఆగిపోలేదు. క్రీడాకారులకు కావలసిన సదుపాయాలు.. కల్పించాల్సిన సౌకర్యాల గురించి చర్చిస్తూనే ఉంది. తాజాగా మహిళల వన్డే వరల్డ్ కప్ కొనసాగుతున్న నేపథ్యంలో.. టీమిండియా మహిళల జట్టు ఫైనల్ వెళ్లి దక్షిణాఫ్రికా తో తలపడుతున్న క్రమంలో.. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు వినూత్నంగా ఆలోచించారు. ఫైనల్ మ్యాచ్ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. జన సమర్థమైన ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు ఆసక్తిగా మ్యాచ్ చూస్తున్నారు. దీనివల్ల ఆడవాళ్లు క్రీడారంగంలోకి ప్రవేశించే అవకాశం ఉంది.క్రికెట్ ను ఒక వ్యాపకంగా మార్చుకునే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన బిగ్ స్క్రీన్ ల వద్ద ప్రజల కేరింతలు కొడుతున్నారు. ఏక స్వరంతో టీమ్ ఇండియాకు సపోర్ట్ చేస్తున్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వర్ధమాన యువతుల ఆలోచన విధానం మారుతుందని.. రొటీన్ చదువులే కాకుండా క్రీడల వైపు వారు వెళ్తారని ప్రజాప్రతినిధులు అంటున్నారు. ప్రజా ప్రతినిధులు చేసిన ఈ ప్రయత్నాన్ని ఏపీ ప్రజలు మెచ్చుకుంటున్నారు. గతంలో ఏ ప్రజా ప్రతినిధి కూడా ఇలా చేయలేదని వారు చెబుతున్నారు.

## కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ ని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం .

## విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత: పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

**డబల్ బెడ్ రూమ్ కాలనీ లో సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం : దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి.**



:తేదీ 3-11-2025 సంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:. కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి ,చార్మినార్ ,హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు.

కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

అనంతరం రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కొల్లూరు డబల్ బెడ్ రూమ్ కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు .అంతకుముందు తెల్లాపూర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారుటు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు.

కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ తెలిపారు విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉన్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతోపాటుపాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు .

ఈకార్యక్రమం లోగృహ నిర్మాణ శాఖ అధికారులు , రెవెన్యూ అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు ,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు



## భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్

**...హస్త కళల కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డులతొ సన్మానం**

**.....హస్తకళలు అంతరించిపోకుండా పరిరక్షించాలి**

**....గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల**



....భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ లు ఆకట్టుకునేలా నిలుస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

సోమవారం నాడు తెలంగాణ హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ లిమిటెడ్ భారత ప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హెచ్. ఎం డీ. ఏ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను వ్యవసాయ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు.



ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అంతరించిపోతున్న హస్త కళలను పరిరక్షించాలని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం హస్త కళాకారులకు ఉపాధి దొరికేలా అవకాశాలు కల్పించాలని వెల్లడించారు.

ఎంతో ప్రత్యేకమైన హ్యాండీ క్రాఫ్ట్స్ ఎగ్జిబిషన్ లను, చేనేత ఉత్పత్తు లను పుణ్య క్షేత్రాలు, ఎయిర్ పోర్టులు రైల్వే స్టేషన్లలో లాంటి ముఖ్యమయిన ప్రాంతాలలో ఏర్పాటు చేసి బాగా ప్రమోట్ చేయాలని మంత్రి తుమ్మల సూచించారు.

ఈ ఎగ్జిబిషన్ లో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి సుమారు 150 హస్త కళల మరియు చేనేత ఉత్పత్తుల స్టాళ్లను ఏర్పాటు చేసినారు.

ఈ సంధ ర్భంగా మంత్రి గారు 2024-25 సంవత్సరమునకు గాను ఉత్తమ ప్రతిభ కనబరిచిన 11 మంది హస్త కళల కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డులతొ సన్మానించారు.కార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్ టైల్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ సువార్చల రాణి గారు పాల్గొన్నారు.

## చేపలను ప్రజలు ఆహారంలో భాగస్వామ్యం చేసుకునేలా ప్రచార ప్రణాళికలు రూపొందించండి - మంత్రి వాకిటి శ్రీహరి

**గతంలో ఎన్నడూలేని విధంగా ప్రభుత్వం 123 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించడం జరిగింది**

**నవంబర్ చివరికల్లా చేపపిల్ల చెరువుకు చేరాలి**

**గత ప్రభుత్వ హయంలో చేపపిల్లల పంపిణీలో అవకతవకలు జరిగాయి**

**జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు ప్రతి వారం ఇందుకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందజేయాలి**



హైదరాబాద్: మాంసం భుజించడంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ చేపలను భుజిచడంలో వెనుకబడి ఉందని చేపల భుజించడం వల్ల జరిగే ఆరోగ్యపరమైన లాభాలపై విస్తృత ప్రచార ప్రణాళికలు రూపొందించండని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.సోమవారం నాడు డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో చేపపిల్లల పంపిణీపై 32 జిల్లాల కలెక్టర్లు,మత్స్య శాఖ అధికారులతో మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నవంబర్ చివరికల్లా చేపపిల్లల పంపిణీ పూర్తి కావాలి.అందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులను కలుపుకొని పంపిణీ చేసేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని,గత ప్రభుత్వ హయంలో చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయి.మత్స్యశాఖపై ఉన్న అభియోగాన్ని మార్చేందుకు ప్రతి చెరువు వద్ద చేపపిల్లల పంపిణీ వివరాలు తెలిసేలా సైన్ బోర్డు ఏర్పాటు చేయాలి,చేప పిల్లల పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం నియమ నిబంధనలు అనుగుణంగా టి మత్స్య యాప్లో అప్లోడ్ చేయాలి.కృష్ణా,గోదావరి జీవనదులు,గొలుసు కట్టు చెరువులు ఉన్న ప్రాంతం మనది,చేపల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఉత్పత్తితో పాటు మార్కెటింగ్ సదుపాయం పెంచాలి.ప్రతి నియోజకవర్గంలో ఫిష్ రిటైల్ అవుట్ లెట్ మార్కెట్ కోసం ప్రభుత్వ స్థలాలను కలెక్టర్లు కేటాయించాలి.మాంసం భుజించడంలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ చేపలను భుజిచడంలో వెనుకబడి ఉంది.చేపల భుజించడం వల్ల జరిగే ఆరోగ్యపరమైన లాభాలపై విస్తృత ప్రచార ప్రణాళికలు రూపొందించండి.వివిధ రాష్ట్రాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో చేపల వంటకం అమలును పరిశీలిస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో అమలుపై సిఎం రేవంత్ రెడ్డితో చర్చ చేస్తామని తెలిపారు.చేప పిల్లల పంపిణీపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మరియు ప్రతి వారం ఇందుకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పాల్గొన్న మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్,ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల,అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్,తదితర అధికారులు పాల్గొన్నారు

## లక్ష్యం 120 జీసీసీలు... 1.2 లక్షల ఉద్యోగాలు
## "వాన్ గార్డ్" జీవీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



వచ్చే ఏడాదిలో 120 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల(జీసీసΌl)ను ప్రారంభించి... కొత్తగా 1.2 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ ఉద్యోగాలను అందిపుచ్చుకునేలా కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ లో అత్యుత్తమ నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. హైటెక్ సిటీలోని నాలెడ్జ్ పార్క్ లో ఏర్పాటు చేసిన "వాన్ గార్డ్ న్యూ ఇండియా ఆఫీస్(గ్లోబల్ వాల్యూ సెంటర్)"ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... హైదరాబాద్ ప్రస్తుతం విశ్వసనీయత, సమగ్రత, ఇన్నోవేషన్ కు చిరునామాగా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్టుబడి నిర్వహణ సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ తమ 'గ్లోబల్ వ్యాల్యూ సెంటర్(జీవీసీ)' ను ప్రారంభించేందుకు హైదరాబాద్ ను ఎంచుకోవడం ఈ నగర సామర్థ్యానికి నిదర్శనమన్నారు. వాన్‌గార్డ్ ప్రపంచవ్యాప్తంగా 6.4 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోందని, అలాంటి సంస్థ మన దగ్గర కార్యకలాపాలు ప్రారంభించడం మనకు గర్వకారణమన్నారు. ప్రపంచ ఆర్థిక, సాంకేతిక పటంలో "తెలంగాణ" బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. ప్రస్తుతం వరల్డ్ టాప్ - 7 అస్సెట్ మేనేజ్మెంట్ కంపెనీలు హైదరాబాద్ లో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ కంపెనీలు 30 ట్రిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తున్నాయని వివరించారు. ఈ కొత్త జీవీసీ ఇంజనీరింగ్ ఎక్స్ లెన్స్, క్లౌడ్ మోడర్నైజేషన్, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీకి ఒక హబ్ గా సేవలు అందిస్తుందన్నారు. ఇది వాన్‌గార్డ్ డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌లో నూతన ఆవిష్కరణలకు మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. వాన్ గార్డ్ లాంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇక్కడ పెట్టుబడులు పట్టి "రైజింగ్ తెలంగాణ"లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.



# ధర్మపురి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తాం గోదావరి పుష్కరాలకు సకల ఏర్పాట్లు

## ఆలయ మాస్టర్ ప్లాన్ రివ్యూలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి





హైదరాబాద్‌: జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మపురి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు డైరెక్టర్ హరీష్, డిపార్టుమెంటు ఉన్నతాధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... వందలాది సంవత్సరాలు చరిత్ర గల ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు, స్థానికుల, భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభు మూర్తి, ఋషులు, దేవతలు సంచరించిన పవిత్ర ప్రాంతం, ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలై లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా తెలుసుకున్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ. 50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని చెప్పారు.

సురేఖ అక్కకి ప్రత్యేకంగా ధన్యవాదాలు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...

తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఇంత పని ఒత్తిడిలోనూ తమ టెంపుల్ కోసం ప్రత్యేకంగా టైం కేటాయించి... అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ టెంపుల్ కోసం అయ్యే స్థల సేకరణకి సంబంధించిన అంశాల్లో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. అందరి సహకారంతో గోదావరి పుష్కరాలు కూడా విజయవంతంగా చేస్తామని హామీనిస్తున్నట్టు వెల్లడించారు.

మాస్టర్ ప్లాన్ లో భాగంగా ధర్మపురి టెంపుల్ లో అభివృద్ధి కార్యక్రమాలు

1. ప్రధాన దేవాలయ విస్తరణ, వైకుంఠ ద్వార నిర్మాణం, క్యూలైన్ కాంప్లెక్స్, టిన్ షెడ్స్.
2. వ్రత మండప నిర్మాణం, కాలక్షేప మండప నిర్మాణం
3. ప్రసాదం కౌంటర్ల నిర్మాణం, నిత్య కళ్యాణ మండప నిర్మాణం, మహా ప్రాకార నిర్మాణ, రథశాల నిర్మాణ, జల ప్రసాదం డ్రింకింగ్ వాటర్ వసతుల ఏర్పాట్లు.

గోదావరి తీరంలో గల స్థలంలో చేపట్టే నిర్మాణాలు

1. పెద్ద డార్మిటరీ హాల్స్ నిర్మాణం, స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు డ్రెస్ ఛేంజింగ్ రూమ్స్ నిర్మాణం
2. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, షవర్స్ నిర్మాణం, జలప్రసాదం వసతి, మండప నిర్మాణం, నిత్యాన్నదాన భవనం నిర్మాణం.

ప్రతిపాదిత అభివృద్ధి పనులు

1. శ్రీ యోగనృసింహస్వామి (ప్రధాన దేవాలయం) ఆలయం పునఃనిర్మాణం 1) రూ. 2000 లక్షలు
2) శ్రీ ఉగ్రనరసింహస్వామి దేవాలయం పునఃనిర్మాణం రూ. 550 లక్షలు
3) శ్రీ యమధర్మరాజు దేవాలయం పునఃనిర్మాణం రూ. 20 లక్షలు
4) రథశాల మరియు 3 రథముల నిర్మాణము రూ. 300 లక్షలు
5) బ్రాహ్మణ సంఘ భవనం ప్రక్కన కళ్యాణ మండపం నిర్మాణం రూ. 700 లక్షలు
6) బ్రహ్మపుష్కరిణి (కోనేరు) రెనవేషన్ రూ. 400 లక్షలు
7) దేవాలయములో నూతన హెూమశాల నిర్మాణం. రూ. 50 లక్షలు
8) శ్రీ సత్యవతి దేవాలయం (ఇసుకస్థంభం) అభివృద్ధి రూ. 30 లక్షలు
9) గోదావరి తీరమున రెండు (2) పెద్ద డార్మిటరీ హాల్స్ నిర్మాణం రూ. 300 లక్షలు
10) గోదావరి తీరమున స్త్రీలకు శాశ్వతంగా డ్రెస్ చేంజింగ్ రూంలు రూ. 70 లక్షలు
11) గోదావరి తీరమున శాశ్వత సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం రూ. 80 లక్షలు
12) వి.వి.ఐ.పిల కొరకు అన్ని రకాల సౌకర్యాలతో 4 సూట్ నిర్మాణం రూ. 310 లక్షలు
13) చింతామణి చెరువులో వరాహమూర్తి విగ్రహం ఏర్పాటు రూ. 75 లక్షలు
14) వివిధ అవసర అభివృద్ధి నిర్మాణ పనులు %ఌ% "క్యూ" లైన్స్ ఏర్పాటు రూ. 115 లక్షలు

మొత్తం రూ. 50 కోట్లు

# కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు








***బోరబండలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో లో***

వినాయకనగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరైన జనం

కిలోమీటర్ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయిన బోరబండ రోడ్లు

భారీగా జనం రావడంతో మెల్లగా కొనసాగిన కేటీఆర్ రోడ్ షో

బోరబండలో వచ్చిన జనాన్ని చూస్తుంటే గెలుపు పక్కా అని తేలిపోయింది

మెజార్టీ ఎంత అనేది తేలాల్సి ఉంది

కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారు

ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదు

కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదు

స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ. 4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదు

రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు

రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారు

హైదరాబాద్‌ను నాశనం చేశారు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు

ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారు

పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలి

కారు, బుల్డోజర్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి

బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయి

హైడ్రా పేరుతో వేలాది మంది ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చింది

హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలి

ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం

సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు పక్కనే తెలంగాణ భవన్ ఉంది.. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తాం

కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తాం

రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను ఈ ప్రభుత్వం మోసం చేసింది

ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవు

రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ. 100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారు

తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారు

మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారు

కంటోన్మెంట్‌లో రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారు

ఇప్పటి వరకు ఆ నియోజకవర్గానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు

అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలి

ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ. 4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారు

నోటిఫికేషన్‌లు లేవు కానీ.. లూటిఫికేషన్ మాత్రం చేస్తున్నారు

ఉద్యోగాలు ఇవ్వాలంటున్న నిరుద్యోగులను లాఠీలతో కొడుతున్నారు

ఆడబిడ్డతో పెట్టుకున్న వాళ్లు ఎవరూ బాగుపడలేదు

గోపినాథ్ గుర్తుకు వచ్చి సునీతమ్మ ఏడిస్తే.. కాంగ్రెస్ మంత్రులు ఆమెను అవమానించారు

కన్నీళ్లను కూడా రాజకీయం చేస్తే దౌర్భాగ్యులు ఈ కాంగ్రెస్ నేతలు

ఏం చేసేది లేకపోతే.. కుర్చీలో ఎందుకు కూర్చున్నావని ప్రజలు రేవంత్ రెడ్డిని నిలదీస్తున్నారు

కేసీఆర్ ఉన్నప్పుడు ఎలా ఉండె తెలంగాణ.. ఇప్పుడు ఎలా అయ్యిందో అందరూ ఆలోచించాలి

తులం బంగారం ఇస్తామని చెప్పి.. మెడలో ఉన్న గొలుసులు కూడా లాక్కొంటున్నారు

సర్దార్ కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఇబ్బంది పెట్టింది

వాళ్లను పెట్టిన హింసకు సమాధానం చెప్పాల్సిన టైమ్ వచ్చింది

హిట్లర్ వంటి నియంతలకు కూడా పరాభవం తప్పలేదు.. రేవంత్ రెడ్డి ఎంత

కాంగ్రెస్‌కు ఓటేయకపోతే జూబ్లీహిల్స్ పథకాలు రద్దు చేస్తామని రేవంత్ బెదిరిస్తున్నారు

ఎవడబ్బ సొమ్మని పథకాలు బంద్ చేస్తారు..

బీఆర్ఎస్‌ను గెలిపించండి.. కాంగ్రెస్ గల్లా పట్టి పథకాలు అమలు చేపిస్తాం

రంజాన్ తోఫా లేదు.. బతుకమ్మ చీర లేదు.. క్రిస్మస్ గిఫ్ట్ లేదు.. అన్ని బంద్ అయ్యాయి.

హైదరాబాద్‌ను బర్బాద్ చేసిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

4 కోట్ల మంది ప్రజల తరఫున 4 లక్షల మంది జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు చెప్పబోతున్నారు.

కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి

దొంగ ఓట్లు వేస్తారంటా.. పైసలు ఇచ్చి ఓట్లు కొంటారంటా..

పైసలు ఇస్తే తీసుకొని.. కారు గుర్తుకు ఓటేయాలి.

# రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామితో జగ్గారెడ్డి!



సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్లో ఆశ్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్ష, సూచనలు

త్వరితగతిన ఆశ్రమానికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి తో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో చర్చించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆశ్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేశారు. ఆశ్రమంలో అన్ని రకాల వసతులు సమకూర్చేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న, నారాయణ, తోపాజీ అనంత కిషన్, పవన్ పంతులు, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



# మున్నూరు కాపు కళ్యాణమండపం వేములవాడలో నూతన కడప పూజా కార్యక్రమం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణమండపం నూతన కడప పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు కళ్యాణమండపం నిర్మాణానికి ముఖద్వారం దాత అయిన వెంకటేశ్వర సామిల్ అండ్ టింబర్ డిపో యజమాని జుట్టు వెంకట్ రెడ్డికి మున్నూరు కాపు కుల సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. వెంకట్ రెడ్డికి వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం సభ్యులు ప్రత్యేక శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్నూరు కాపు కళ్యాణమండపం నూతన గడపకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జుట్టు వెంకట రెడ్డి, వేములవాడ పట్టణ మున్నూరు కాపు అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నామాల పోశెట్టి, బింగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, ఉపాధ్యక్షులు మత్రిపల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజ్, వరి లక్ష్మీనారాయణ, ఆకుల శ్రీనివాస్, నరాల శేఖర్, కూరగాయల శంకరయ్య, కోశాధికారి రామతీర్థపు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు, ఇప్ప పూల వినోద్, బుట్టి రమేష్, రైకన్నపేట అంజయ్య, జాయింట్ సెక్రెటరీ బోనాల శివ, మీడియా కన్వీనర్ తోగరి కరుణాకర్, చేకూరి నవీన్, గౌరవ ముఖ్య అతిథులు నామాల రాజేశం, చిలక రమేష్, వారాల దేవయ్య, నామాల లక్ష్మీరాజం, రామతీర్థపు రాజు, బింగి మహేష్, కోయినేని శ్రీనివాస్, కోల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం జరగడం బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 3 ( ప్రజాబలం )** మిర్జాపూర్ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఆక్సిడెంట్ ప్రమాదం పై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.




మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాద సంఘటనలో గాయపడిన వారిని తక్షణం మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గారిని పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అనుకోని విధంగా ప్రమాదం జరగడం చిన్న పెద్ద తేడా లేకుండా ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని వికారాబాద్ శాసనసభ్యులు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చెప్పలేనంత బా రంతో ఆవేదన వ్యక్తపరిచినట్టు తెలిపారు ప్రమాదంలో మరణించిన వారిని గాయపడిన వారిని ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ,ప్రజావాణికి 149 దరఖాస్తులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ – 03 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు.రెవెన్యూ కు 58, డీఆర్డీఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి.

## రాజీయే రాజమార్గం. ,రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఈనెల 15వ తేదీన ఏర్పాటు చేసే స్పెషల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత అన్నారు. సోమవారం రోజున వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు హాల్లో లోక్ అదాలత్ పై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయబడే కేసులను న్యాయవాదులు, పోలీసులు గుర్తించి లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రాధిక జైస్వాల్, వేములవాడ సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయి, సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, పట్టణ, రూరల్ సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్ లు పలు పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ వోలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా మీర్జాగూడలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి



తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్లో చదువుతున్నారుఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చిన అక్కాచెల్లెళ్లు ఈ రోజు తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్కు వెళ్తుండగా బస్సు ప్రమాదంలో మృతి చెందారు

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

## గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 3 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్ .తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# అభిమానికి ద్విచక్ర వాహనం అందజేసిన ప్రభుత్వ విప్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున తన అభిమాన నాయకుడు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలవాలని వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన నాంపల్లికి చెందిన కదురు బాలయ్య గత ఎన్నికలలో తను నిత్యం అమ్మే కూరగాయల బండి టీవీఎస్ ఎక్సెల్ ను తన ప్రచార సాధనంగా చేసుకొని అట్టి వాహనానికి చిన్న మైకును జత చేసి ఆది శ్రీనివాస్ ను గెలిపించండి అంటూ తన కూరగాయల వ్యాపారాన్ని కొనసాగిస్తూ, మరొకపక్క గల్లి గల్లి తిరుగుతూ ఆది శ్రీనివాస్ కు ప్రచారం నిర్వహించినాడు.

ప్రజల ఆశీర్వాదంతో వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధించి ప్రభుత్వ విప్ గా నియమాకం కబడి ప్రతినిత్యం ప్రజల మధ్య ఉంటున్న విషయం వేములవాడ నియోజకవర్గ ప్రజలకు తెలిసిందే.



గత ఎన్నికల సమయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాంపల్లి లోని శాల రామన్నపల్లి లో కదురు బాలయ్య ఇంటికి వెళ్లి బాలయ్య దంపతులకు నూతన వస్త్రాల అందజేశారు. తన ఎన్నికలలో మైకు ద్వారా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఆ సమయంలో తన టీవీఎస్ ఎక్సెల్ పాడైపోయిన విషయం ప్రభుత్వ విప్ కు తెలుపగా వెంటనే కదురు బాలయ్య కు నూతన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్ ను ప్రభుత్వ విప్ కొనిచ్చి సోమవారం రోజున అందజేయడం జరిగింది. నూతన ద్విచక్ర వాహనం అందుకున్న కదురు బాలయ్య అట్టి వాహనంపై ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను తన వాహనం వెనకాల కూర్చోబెట్టుకొని సరదాగా వాహనాన్ని నడిపినాడు. కదురు బాలయ్య కు ప్రభుత్వ విప్ నూతన ద్విచక్ర వాహనాన్ని కొనిచ్చినందుకు కదురు బాలయ్య కుటుంబంతో పాటు, గ్రామస్తులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కాం(గెస్ సీనియర్ నాయకులతో ఇంటింటి ప్రచారం



**జూబ్లీహిల్స్ ( ప్రజాబలం ప్రతినిధి )** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచార జోరు రోజు రోజుకీ వేగం పెంచుతున్న కాం(గెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఈ రోజు ప్రముఖ సినీ నటుడు సుమన్..తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. రమ్య రావు లతో కలిసి వెంగల్ రావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. అభివృద్ధి పనులు ఆగిపోయిన ఈ ప్రాంతంలో తిరిగి చైతన్యం తీసుకురావగలిగేది కాం(గెస్ ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మళ్లీ అభివృద్ధి దిశగా సాగుతోంది. ఆ మార్పులో జూబ్లీహిల్స్ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.ప్రజలతో కలిసి మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు..సుమన్, మనోహర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు లు మాట్లాడుతూ..నవీన్ యాదవ్ యువ నాయకుడు, ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు. ఆయన విజయం అనేది జూబ్లీహిల్స్ ప్రజల విజయం అవుతుందని పేర్కొన్నారు..ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని



కాం(గెస్ అభ్యర్థికి ఆత్మీయ స్వాగతం పలికారు..జూబ్లీహిల్స్ లో కాం(గెస్ పతాకం ఎగరడం ఖాయం అన్న నమ్మకంతో నవీన్ యాదవ్ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు.

# మైనారిటీ మహిళలు సునితమ్మకే మద్దతు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 నవంబర్ 2025**జూబిలీహిల్స్ ఎన్నికలు పోటాపోటీగా జరుగుతున్న నేపథ్యములో ముస్లిం మైనారిటీలు మూకుమ్మడిగా బి.ఆర్.ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్న విషయం గమనించి తట్టుకోలేక బి.జే.పి బీ-టీమ్ అయిన ఏ.ఐ.ఎ.ఎం.ఐ.ఎం అధినేత కాం(గెసుకు హ్యాండిచ్చి బీహార్ వెళ్లడం జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. పండు పండిన హస్తం పార్టీ పెద్ద పెద్ద రాజకీయ నాయకులు, కార్యకర్తలు రోజు రోజుకు పలాయనం పడుతుండగా, మరోవైపు స్థానిక ప్రజలు ముఖ్యంగా హిందూ మహిళలు "అలనాడు సీతమ్మ అగ్నిపరీక్షలో గెలిచినట్లే, జూబిలీహిల్స్ ఎన్నికల అగ్నిపరీక్షలో గెలుపొందేది సునితమ్మే" అని ధృడంగా చెబుతున్నారు. ఇట్టి పరిస్థితుల్లో మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు స్థానికులతో పాటు ఇంటింటికీ తిరిగి, నవంబర్ 11న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పాలకులకు షాక్ ఇచ్చే మెజారిటీ సాధించాలనే సంకల్పంతో పార్టీ బలగాలు ఏకతాటిపై కదులు తున్నాయి. ఈ కార్యక్రమంలో బూత్ 24 లో జిశాన్, రమేష్, సంపత్, బిలాల్, కమల్, కిరణ్, మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్, భానుచందర్, తిరుపతి, గోపి, సాగర్, దేవి, ముషీరాబాద్ ఆనంద్, కమర్ భాయ్ బూత్ 25 లో మల్లికార్జున్, రవికుమార్, అశోక్ ఫైర్, దస్తగిరి, విఘ్నేష్, ముషీరాబాద్ నుండి ఎస్టీ ప్రేమ్, కిరణ్ కుమార్, మణికొండ జనరల్ సెక్రటరీ గుట్టమీది నరేందర్, షేక్ అరీఫ్, యాలాల కిరణ్, షకీలా రెడ్డి, వాణి రమేశ్ బూత్ 26 లో వాసవి, స్వప్న, అంకమ్మ, రాధిక, పుష్ప, అశోక్, రేఖా, ప్రభు, బొమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి, షేక్ అరీఫ్ ఖాన్ బూత్ 29 లో వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్, బూత్ 30 లో తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కే.సి.ఆర్ అభిమాని ఆప్యయతతో అందించించిన పలహారాన్ని ఆరగించిన అశోక్, యాదవ్ రావు, ఎం.వెంకటయ్య, పరమేష్, రవీందర్, మూర్తి, ఆలస్యం నవీన్ కుమార్, శ్రీధర్ తదితరులు. ఇట్టి సమగ్ర సమన్వయాన్ని సీతారం ధూళిపాళ పర్యవేక్షించగా, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# చనిపోయిన మహిళ కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన.. రవి సింగ్




**కూకట్పల్లి(ప్రజాబలం) నవంబర్ 03:** కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో వెంకట రమన లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించడం జరిగింది.సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో, సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని. తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం మొత్తం 5,00000/- (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు. మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది. చనిపోయిన కార్మికురాళ్ళు భర్త మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం మా ముఖ్యమంత్రి, మంత్రులు అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటాం.. జూపల్లి కృష్ణారావు

# అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.. సత్యం శ్రీరంగం.



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 03:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాం(గెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాం(గెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాం(గెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాం(గెస్ నాయకులు, మహిళా కాం(గెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాం(గెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 3:**ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, (105) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అఖీఖ వేడుకలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి నవంబర్ 03 (ప్రజాబలం)** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన సయ్యద్ ఖాసిం -అస్మ దంపతుల కూతురు చి. సయ్యద్ యాస్మిన్ సిద్ధిక చి.సయ్యద్ తన్వీర్ ల అఖీఖ వేడుక కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు. వేడుకలో పాల్గొన్న బంధువులు శ్రేయోభిలాషులు, కాం(గెస్ పార్టీ అభిమానులు తో జరిగిన ఇష్టా గోష్టి లో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఒక్కొక్క పథకాన్ని ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా మంజూరు చేస్తున్నారని, మన ఖమ్మం జిల్లా కు చెందిన మంత్రివర్యులు ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, అందుకే తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా ఖమ్మం జిల్లాకు ఎలాంటి పథకాలు అయినా ముందుగా మనకే రావడం మన అందరి అదృష్టం అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాం(గెస్ పార్టీని పూర్తిస్థాయిలో గెలిపించుకున్నట్లయితే ప్రభుత్వం నుండి ఇంకా మనకు అదనపు పథకాలు మంజూరయ్యే అవకాశం ఉందని, కాం(గెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాం(గెస్ పార్టీ అభివృద్ధి ని ప్రచారం చేసి, ప్రజలను చైతన్యం చేయించాల్సిన అవసరం ఉందని, బడుగు బలహీన వర్గాల పక్షపాతి కాం(గెస్ పార్టీ అని ఓటర్లకు వివరించాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలు మంజూరు అవుతున్నాయని, గ్రామాలలో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ సౌకర్యం కలుగుతుందని, మహిళా సోదరీమణులకు ఆర్టీసీ బస్సులో ఫ్రీ సౌకర్యం అలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం చేయలేకపోయిందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాం(గెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్ బొడ్డు లక్ష్మీనారాయణ, రాయబరపు కవిరాజు, సయ్యద్ ఇమామ్, గోపి, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 3 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామానికి చెందిన గండయ్య వాండ్ల లాలు ఆకస్మికంగా మరణించడం జరిగింది ఇట్టి విషయం బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డివారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు లి5000/- రూపాయలుఆర్థిక సహాయం పంపడం తో పట్లూర్,మాజీ సర్పంచ్ లిఇందిర అశోక్ మాజీ ఉప సర్పంచ్ మొయిజ్,మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేకల రాజు, చాపల నాగేష్, వన్మలి నారాయణ, తలారి రమేష్, తిరుపతి,చంద్రయ్య, మల్లయ్య, ఆగమయ్య, నర్సిములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోల్ లో గ్రామీణ రోడ్లకు మహర్దశ

## మంత్రి దామోదర కృషితో జోరుగా రోడ్ల పనులు,

## రూ 1.44, కోట్ల నిధులతో కిచ్చనపల్లి,దానం పల్లి, రోడ్డు పనులు



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 03 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్ మండలంలోని ఆయా గ్రామాల బీటీ రోడ్ల పనులకు, మహర్దశ పట్టింది, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ కృషితో, గ్రామీణ రోడ్ల అభివృద్ధి పనులకు, ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో, ఆయా గ్రామాల్లో చేపడుతున్న బీటీ రోడ్ల పనులు, జోరుగా కొనసాగుతున్నాయి, మండల పరిధిలోని కిచ్చన్నపల్లి ,దానంపల్లి, మాసన్ పల్లి,కోడేకల్, నాదులాపూర్, గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్ల పనులు ముమ్మురంగా కొనసాగుతున్నాయి, గత 15 ఏళ్ల క్రితం వేసిన రోడ్లన్నీ, పూర్తిగా దెబ్బ తినడంతో, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, గతంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వమే, గ్రామీణ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టింది, మళ్లీ తిరిగి ప్రజా పాలన ప్రభుత్వంలోనె, మంత్రి దామోదర్ రాజనర్సింహ, కృషితో గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేయించి, నూతన రోడ్లు వేయిస్తున్నారు,గత పదేండ్ల (బి ఆర్ ఎస్) పాలనలో, గ్రామీణ రోడ్లు అభివృద్ధిని నోచుకోలేదనె, విమర్శలు వస్తున్నాయి, ఏ గ్రామానికి గత ప్రభుత్వం నూతన రోడ్డు నిర్మాణం చేపట్టలేదని, ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు, ప్రస్తుతం మంత్రి దామోదర చొరవతో, రోడ్డు పనులు జరుగుతుండడంతో, ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు,(రూ, 1.44, కోట్ల నిధులతో, కిచ్చన్నపల్లి, దానం పల్లి, రోడ్లు ) ఆందోల్ మండలంలోని కిచ్చన్నపల్లి, గ్రామానికి వెళ్లి బీటీ రోడ్డు పనులకు,రూ, 84, లక్షల నిధులతో చేపడుతున్నారు, జాతీయ రహదారి నుంచి గ్రామానికి వెళ్లేందుకు, సుమారు13, వందల మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులు, చేపడుతున్నారు, రోడ్డు మధ్యలో కల్వర్టు, రోడ్డుకు ఇరువైపులా మొరం వంటి పనులు చేపడుతున్నారు, దానం పల్లికి వెళ్లే బీటీ రోడ్డును,రూ, 60, లక్షల నిధులతో నిర్మాణం పనులు ప్రారంభించారు, ఈ రెండు గ్రామాల బీటీ రోడ్ల పనులను,, రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామని, సంబంధిత అధికారులు తెలియజేశారు, ఈ రోడ్ల నిర్మాణ పనులు జరిగేటప్పుడు,గ్రామీణ ప్రజలు సహకరించాలని, వారు కోరారు, రోడ్డు పనులు జరిగేటప్పుడు, రోడ్లకు అంతరాయం కలగకుండా, ప్రజలు వాహనాల రాకపోకలు తగ్గించి, జరిగే పనులకు, సహకరించాలన్నారు....

# డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం గారి రామిశెట్టి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 03 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల ఎస్, ఇటిక్యాల, గ్రామంలో నిన్న ఆదివారం నాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం గారి,రామ్ శెట్టిశెట్టి, వరి కొనుగోలు కేంద్రాన్ని కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు, అయితే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, గ్రామంలోని ఈ వరి కొనుగోలు కేంద్రం వారు, గ్రామ రైతుల నుంచి తీవ్రమైన విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది, ఎందుకంటే గత సంవత్సరం కూడా, వీరే వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, మధ్యలో చేతులు ఎత్తేసిన సంఘటనలు ఉన్నాయి, దీంతో లారీలు సమయానికి రాక,రైతులు, తమ సొంత ఖర్చులతో ట్రాక్టర్లను తెప్పించుకొని వడ్ల సంచులను నింపుకొని రైస్ మిల్లుకు తీసుకెళ్లిన పరిస్థితి ఏర్పడింది, (డీసీఎంఎస్) వారూ గత సంవత్సరం ఒక బస్తాకు , 42, కిలోలు పెట్టాల్సి ఉండగా లేదా 42 250 గ్రాములు, పెట్టాల్సి ఉండగా, ఒక బస్తాకు 43, నుండి 44, కిలోల వరకు కూడా, తూకం వేసిన సంఘటనలు కూడా ఉన్నాయి, రైతులు ఈ విషయమై నిన్న వారిని ప్రశ్నిస్తే, అక్కడ రైస్ మిల్లులో, తూకం షాట్ వచ్చి నష్టపోయామని, వారి వాదన వారు వినిపించారు, ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం గారి రామిశెట్టి, మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు తాము పండించిన పంటను, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న, సెంటర్లకూ తీసుకొచ్చి, వరికి మద్దతు ధర ఏ,గ్రేడ్ రకానికి, రూ 2389, బి,గ్రేడ్ రకానికి,2269, రూపాయలు పొందాలని, సన్నాళ్లకు, ఈ సంవత్సరం కూడా రూ,500 బోనస్ ఇస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షుడు రామ్ శెట్టి,నాయకులు కలాలి సురేందర్ గౌడ్, కమ్మరి సుధాకర్, కలాలి శ్రీశైలం గౌడ్, మైలారం సత్తిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ మన్నే రాదయ్య, పి మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ భూమక్కల లింగం, గ్రామ రైతులు, గొడిసపల్లి రాములు, మన్నె రాములు, నాగని అమృత రావు, భూమక్కల కిష్టయ్య, తెనుగు శివాజీ, గంగణ గారి భాస్కర్, కాసాల ఆబిద్, కలాలి నాగరత్నం గౌడ్, కోర్మనీ ఆదాము, తెనుగు శివయ్య, కోర్మనీ యాకూబ్, జంగిలి దశరథ్, తదితర రైతులు పాల్గొన్నారు...

# సైడ్ డ్రైనేజీ పక్కన ఉన్న మట్టి కుప్పులను దగ్గరుండి తొలగింపచేసిన కార్పొరేటర్ చామకూరి వెంకట్ నారాయణ




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 3 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లో సైడ్ డ్రైనేజీ పక్కన మట్టి కుప్పలాగా ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో మట్టి కుప్పని శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య, గణేష్, గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ చామకూరి వెంకటనారాయణ గారు డివిజన్ లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలుసుకొని కుక్కలు పట్టుకునే వాళ్ళని పిలిపించి కార్పొరేటర్ గారు దగ్గరుండి డివిజన్ లో పలుచోట్ల కుక్కలను పట్టించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకం చేప పిల్లల పంపిణి

## మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి




**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 3:**పారదర్శకంగా నిర్వహిస్తున్న చేప పిల్లల జారవిడుత కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు.

సోమవారం సచివాలయం నుండి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పై మంత్రి జిల్లా కలెక్టర్లతో మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతా పార్టీలకతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులతో చేప పిల్లల జారవిడుత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. రాష్ట్రమంతటా ఈ నెల 20 తారీకు వరకుఈ చేప పిల్లల జారవిడుత కార్యక్రమం పూర్తి కావాలని అందుకు జిల్లా మత్స్య శాఖాధికారులతో కలిసి కలెక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం టి-మత్స్య ఆప్ ద్వారా అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పెంపకమే కాకుండా ఉత్పత్తి కూడా అత్యంత ప్రాధాన్యమైనదని అన్నారు. వరి సాగులో దేశంలోనే తెలంగాణా ముందున్నట్లుగా చేపల పెంపకం, ఉత్పత్తిలో కూడా ముందుండేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టరు చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వ స్థలాలలో, జలాశయాల పరిసరాలలో ఫిష్ స్టాల్స్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో కూడా చేపలు అందించే ఆలోచనలోరాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. చేపల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా చేపల రైతులకు ఉపాధి కలుగుతుందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖాధికారి సుకీర్తన, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల చేతులు తడిస్తేనే పనులు విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 03 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,:** అమాయక ప్రజల పంటచేనులను, తవ్వేస్తున్న సంఘటన, టేక్మాల్ మండలం పరిధిలో గల, కాదులూరు శివారులో జరుగుతుంది, యధావిధిగా మట్టి తవ్వకాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం, ఇలా ఎందుకు తవ్వకాలు జరుపుతున్నారని అడిగితే, మ ఇష్టమని ఎదురు జవాబు చెబుతున్నారు, మేము అధికారులకు మామూలు ఇస్తున్నాం, అందుకే మేము తవ్వకాలు జరుపుతున్నామని, ఎదురు ప్రశ్నిస్తున్నారు, సదురు భూమికి సంబంధించిన యజమానులు, ప్రభుత్వ అధికారుల తీరుపై అగ్రం వ్యక్తం చేస్తున్నారు, ఇలా అధికారుల పనితీరుపై, చర్యలు తీసుకోవాల్సిందిగా, సంబంధిత జిల్లా యంత్రాంగాన్ని జిల్లా ఎస్పీని ప్రజలు కోరుతున్నారు

# నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 :** నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్ లో సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్,సి.సి.ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని,ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు.ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని,ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు.పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,సంబంధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా నవంబర్ 03 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తాండూర్ మండలం గోపాల్ వాడకు చెందిన రౌతు మంగమ్మ, మంచిర్యాల పట్టణం హమాలీవాడకు చెందిన సూరం మల్లయ్య తమకు వృద్ధాప్య పింఛను ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు.దండేపల్లి మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కొల్లూరి సుగుణ తన ఇంటి స్థలంలో వేరొక వ్యక్తి చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేసి అక్రమ నిర్మాణానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణం శ్రీ శ్రీ నగర్ కు చెందిన జాడి రాజమల్లు తాను మంచిర్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ టి ఐ చట్టం ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం లోని శ్రీరాంనగర్ కు చెందిన ఎర్రం నర్సయ్య, సందవేని మల్లయ్య తమకు జీరో బిల్లు పథకం వర్తింపచేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు.హాజీపూర్ మండలం పద్దనపల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి విజయ్ సాగర్ తమ నివాస ప్రాంతాలలో పందుల వలన ఇబ్బందులు పడుతున్నామని, సమస్య పరిష్కరించి తమను ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జైపూర్ మండలం ముదిగుంట గ్రామానికి చెందిన గోదారి లక్ష్మణ్ మండలంలోని నర్వ గ్రామ శివారులోని తమ భూములు రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరిట చూపుతుందని, సమగ్ర విచారణ జరిపి తమ పేరిట మార్పు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమం దిశగా చేప పిల్లల పంపిణీ

## రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 03 :** రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య, పాడి పరిశ్రమ,క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మత్స్యశాఖ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఇందు కొరకు 122.22 కోట్ల రూపాయలను కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని, ఎలాంటి అభియోగాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.టి మత్స్య యాప్ లో ప్రతి రోజు వివరాలను నవీకరించాలని, ఈ నెల 20వ తేదీలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 7 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో చేప పిల్లల పంపిణీ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.జిల్లాలలో చేపల రిటైల్ మార్కెట్ కు అనువైన స్థలాలను గుర్తించి ఏర్పాటు చేసే విధంగా మత్స్యకారులను ప్రోత్సహించాలని తెలిపారు.జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2025 - 26 సంవత్సరానికి గాను 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల సంక్షేమం దిశగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 03 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా** :వట్టిపల్లి మండల్ కేరూర్ గ్రామంలో మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం వరి కొనుగోలు కేంద్రాన్ని ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన వారి ధాన్యాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచుర్ రావు , మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్ గౌడ్, చిన్న గౌడ్, బుర్ర గళ్ళ ప్రభాకర్, మల్లేశం, గోపాల్, ఏపీఎం చంద్రశేఖర్, సీఏ నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లో పత్తి కొనుగోలు కేంద్రాల ప్రారంభం.

**పత్తి రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**రైతులకు అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు.**

**ముఖ్యఅతిథిలుగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, మరియు కోనరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ లో సీసీఐ కొనుగోలు కేంద్రాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలగకుండా మద్దతు ధర వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడడం జరిగిందని, స్థానికంగా సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిసిఐ ఆధ్వర్యంలో 5 జన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ అర్బన్ మండల పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని ఆయన పేర్కొన్నారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలకు రూపాయలు 7689 రూపాయల నుండి 8110 రూపాయల వరకు మద్దతు ధర ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష కోట్లపైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చిచ్చిందని ప్రభుత్వ విప్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్లకు పైగా రూపాయలతో రైతులకు రుణమాఫీ చేసింది అని తెలిపారు. రైతులు పండించిన సన్న వడ్లకు క్వింటల్ కు అదనంగా బోనస్ 500 రూపాయలు అందజేస్తుందని తెలిపారు. నేటికీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.





వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని, రాజన్న ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ ఏడాది 46 వేల ఎకరాలలో పత్తి సాగు చేశారని, జిల్లాలో ఐదు లక్షల కు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని ఆమె తెలిపారు కాపాస్, కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ మార్కెటింగ్,ఇతర వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ, సిపిఓ రఘురాం, వేములవాడ అర్బన్ తాసిల్దార్ విజయప్రకాష్ రావు, వరలక్ష్మి, ఎంపీడీవోలు, అధికారులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో కార్తీక సోమవారం భక్తుల రద్దీ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం మరియు అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద రెండవ కార్తిక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది .

కార్తీక మాసం ప్రతి సోమవారం స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు, అన్న పూజలు, నిత్య కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు, లింగార్చనలు వంటి వివిధ సేవలు భక్తిశ్రద్ధలతో భక్తుల నిర్వహించారు.



భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీతో రాజన్న ఆలయం మరియు భీమేశ్వర ఆలయ పరిసర ప్రాంతాలలో సందడి నెలకొంది.

రెండవ కార్తీక సోమవారం సందర్భంగా కోడెమొక్కులు 4680, నిత్య కళ్యాణాలు 83, సత్యనారాయణ స్వామి వ్రతాలు 16, అభిషేకాలు 23, మహా లింగార్చనలు 02, కుంకుమ పూజలు 10, భక్తుల నిర్వహించినట్లు దేవాలయాధికారులు తెలిపారు.

కార్తిక పౌర్ణమి సందర్భంగా దీపారాధన.

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధా ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా విశేష కార్యక్రమాలు ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలు బుధవారం 05/11/2025 సాయంత్రం 6 గంటలకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మరియు భీమేశ్వర సదన్ పరిసర ప్రాంతాలలో భక్తిశ్రద్ధలతో దీపారాధన నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆలయ అధికారులు ఒక ప్రకటనలో కోరారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com